మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 23 | శుక్రవారం 23 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3




## గ్రూప్-1పై తీర్పు వాయిదా

గ్రూప్-1 పై గురువారం తెలంగా హైకోర్టు తీర్పు వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ వెల్లడించింది. గ్రూప్-1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్-1 అధికారుల భవితవ్యం తేలనున్నది. టీజీపీఎస్సీ 2024 లో గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలో అవకతవకలు జరిగాయని హైకోర్టును ఆశ్రయించారు సెలెక్ట్ కాని అభ్యర్థులు. విచారణ అనంతరం సెలెక్షన్ లిస్టును రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు



## తమిళనాడు, కేరళ తరహాలో కర్నాటక గవర్నర్

- చంద్రబాబు క్రెడిట్ చోరీ దుర్మార్గం
- ఈ భూమండలంలో
- దారుణమైన చోరీ
- భూముల రీ సర్వే తానే మొదలు పెట్టా
- భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా
- చేపట్టిన ఘనత మాది
- రైతుల గురించి ఏ మాత్రం
- చిత్తశుద్ది లేని బాబు
- ఏ రాయి పెట్టి కొలవాలో కూడా
- తెలియని పెద్దమనిషి
- మీడియా సమావేశంలో మండిపడ్డ
- వైసిపి అధినేత జగన్

2లో

భూముల రీ సర్వే అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఆరోపించారు. ఈ భూమండలంపై ఇంత దారుణమైన క్రెడిట్ చోరీ చేయగలవారు ఎవరూ ఉండరు అంటూ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం మీడియా సమావేశంలో...ప్రజా సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలపై వ్యాఖ్యానించారు. ముఖ్యంగా భూముల రీ సర్వే చేయాలన్న కనీస ఆలోచనైనా చంద్రబాబుకు ఎప్పుడైనా వచ్చిందా అని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలు తీర్చాలన్న చిత్తశుద్ధి బాబుకు లేదని వ్యాఖ్యానించారు. రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలకు ఏకైక పరిష్కారం సమగ్ర భూ రీ సర్వేనేనని

## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

- అక్కడ ఏం జరుగుతుందో
- మాకనవసరం
- ట్రంప్ వ్యాఖ్యలకు
- రష్యా అధినూత
- కౌంటర్

2లో



## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

- నైని కోల్ బ్లాక్ టెండర్లపై
- విచారణ
- ఇద్దరు సభ్యులతో కూడిన
- బృందం ఏర్పాటు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం

2లో



# పర్యాటకానికి ఏపీ అన్‌లాక్

- పర్యాటక ప్రాజెక్టుల కోసం ఏపీని అన్‌లాక్ చేశామన్న
- సీఎం చంద్రబాబు
- ఆతిథ్య రంగంలో పెట్టుబడులపై
- తమారా లీజర్ సంస్థతో చర్చలు
- విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్
- ఏర్పాటుకు కాలిబో ఏఐ
- సంస్థకు పిలుపు
- పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్లు వెల్లడి
- గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం
- ఏర్పాటుకు తమారా సంస్థ ఆసక్తి

ఏపీలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఇందుకోసం రాష్ట్రాన్ని పూర్తిగా అన్‌లాక్ చేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ఆయన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలపై ప్రధానంగా దృష్టి సారించారు. సదస్సులో భాగంగా తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలను ఆమెకు వివరించారు. పర్యాటక ప్రాజెక్టులకు ఇప్పటికే పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడిదారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో, అలాగే కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేయడానికి అపార అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు, గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు, విశాఖ వంటి నగరాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని తెలిపారు.మరోవైపు కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటితోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఇప్ప టికే అమరావతిలోని ఓ ప్రైవేట్ విశ్వవి ద్యాలయంలో తమ సంస్థ యువతకు ఏఐలో శిక్షణనిస్తోందని కాలిబో ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవి ద్యాల యాలకు కూడా విస్తరించాలని చంద్రబాబు సూచించారు. విశాఖపట్నంలోని మధురవాడ ఐటీ సెజ్‌లో ఒక “సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్“ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాలిబో ఏఐ సంస్థను ఆయన ఆహ్వానించారు.



## పార్టీ నేతలకు కీలక సూచన చేసిన పవన్ కల్యాణ్



- ఇతర వ్యక్తుల మధ్య జరిగే వాటిని జనసేనకు ఆపాదించే
- ప్రయత్నాలు జరుగుతున్నాయన్న పవన్
- వివాహేతర సంబంధాలను కూడా జనసేనపై రుద్దే
- ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- దుష్ప్రచాలను పార్టీ శ్రేణులు ఖండించాలని సూచన

2లో

# లిక్కర్ స్కాంలో నాకు సంబంధం లేదు



- జగన్‌కు లిక్కర్ స్కామ్ గురించి తెలియదు
- రాజకీయాల నుంచి తప్పుకోలేదు
- తాత్కాలికంగా విరామం మాత్రమే తీసుకున్నా
- జగన్ దూరం పెట్టడంతోనే పార్టీ నుంచి బయటకు వచ్చా
- ఇడి విచారణ అనంతరం మీడియాతో విజయసాయిరెడ్డి

2లో

## లోయలో పడిన ఆర్మీ వాహనం..

10 మంది సైనికులు మృతి

- జమ్మూకశ్మీర్ లోని దోడా
- జిల్లాలో ఘోర ప్రమాదం
- 200 అడుగుల లోతులోకి
- పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్
- వాహనం
- గాయపడిన సైనికులు
- మిలిటరీ ఆసుపత్రికి తరలింపు

2లో



## అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్కు



2లో

తయారీ, ఎగుమతులే లక్ష్యం: లోకేశ్

## ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

- నాలుగు రోజుల పాటు
- బిజీగా కార్యక్రమాలు
- దిగ్గజ పారిశ్రామికవేత్తలతో
- వరుస భేటీలు
- నేటి ఉదయం
- హైదరాబాద్‌కు చేరిక

2లో



## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి

2లో



# తమిళనాడు, కేరళ తరహాలో కర్ణాటక గవర్నర్

స్పష్టం చేశారు. 2019కు ముందు భూములు సర్వే చేయడానికి అవసరమైన ఆధునిక టెక్నాలజీనే లేదని, తన పాదయాత్ర సమయంలోనే భూముల రీ సర్వే చేయాలన్న నిర్ణయం తీసుకున్నానని జగన్ అన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే సమగ్ర భూ సర్వే చేపడతామని హామీ ఇచ్చామని, ఆ మాటకు కట్టుబడి పారదర్శకంగా భూముల రీ సర్వే నిర్వహించామని జగన్ అన్నారు. రైతులకు, భూ యజమానులకు వివాదాలు లేకుండా, ట్యాంపరింగ్‌కు అవకాశం లేని విధంగా శాశ్వత భూ పత్రాలు అందించామని తెలిపారు. భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టినట్లు తెలిపారు. బ్రిటిషర్ల కాలంలో దాదాపు వందేళ్ల క్రితం జరిగిన భూ సర్వే తర్వాత మళ్లీ 2020 డిసెంబర్ 21న భూముల రీ సర్వే ప్రారంభించామని జగన్ గుర్తుచేశారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఏనాడైనా ఇలాంటి సమగ్ర భూ సర్వే చేశారా? అని ప్రశ్నించారు. క్రయవిక్రయాలు జరిగినా, కుటుంబాల మధ్య భూ పంపకాలు జరిగినా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవస్థను రూపొందించామని అన్నారు. అలాగే రాష్ట్రంలో 15 వేల గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం దేశంలోనే ఒక రికార్డని.. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులను నియమించడం, ఒక్క నోటిఫికేషన్‌తోనే 1.34 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం కూడా చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలేనన్నారు. యూరప్, అమెరికాలో ఉపయోగించే అత్యాధునిక టెక్నాలజీతో భూముల రీ సర్వే నిర్వహించామని, గ్రామ సచివాలయాల్లోనే భూ రిజిస్ట్రేషన్లు జరిగేలా వ్యవస్థను తీసుకొచ్చామని జగన్ అన్నారు. భూ సర్వే అంటే ఏమిటో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తెలియదన్నారు. సర్వే రాళ్లు లేకుండా.. చంద్రబాబు సర్వే చేయిస్తున్నారని విమర్శించారు చంద్రబాబు సర్వేలో అసలు సర్వే రాళ్లు లేవన్నారు. 'సర్వే రాళ్లు లేకుండా.. చంద్రబాబు సర్వే చేయిస్తున్నారు. ఏ రాయి పడితే ఆ రాయి పెట్టి సర్వే అంటున్నారు. పాస్ బుక్‌ల విషయంలో మేం చేసిందే చేస్తున్నారు.. మేం ఇచ్చిన వాటికే కేవలం రంగు మార్చారంతే. ట్యాంపర్ చేయలేని పాస్‌బుక్‌లు ఇవ్వాలన్నదే మా తపన. పైగా వాటిల్లో విపరీతమైన తప్పులు ఉంటున్నాయి. కమిషన్లు తీసుకుని పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నారు. 22ఏ గురించి బాబు మాట్లాడం ఆశ్చర్యమేస్తోంది. 22ఏలో అడ్డగోలుగా భూములు పెట్టిన చరిత్ర బాబుది. 35లక్షల 40 వేల ఎకరాలపై 20.24 లక్షల మంది రైతులకు శాశ్వత హక్కులు కల్పించాం. 27.40 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై రైతులకు హక్కులు కల్పించాం. చుక్కల భూముల సమస్యలను కూడా మేం పరిష్కరించాం. ఇనాం భూములపై లక్షా 60 వేల మందికి హక్కులు కల్పించాం. 1.54 లక్షల ఆదివాసీలకు 3.26 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించాం. రూ. 55.79కు మేం పట్టాదార్ పాస్‌బుక్ ఇస్తే.. చంద్రబాబు రూ. 76కు పాస్‌బుక్ ఇస్తున్నారు. మేం పాతిన రాళ్లపై ఉన్న పేర్లను తొలగిస్తున్నారు.. ఇందుకోసం రూ.15 కోట్లు ఖర్చు చేస్తున్నారు. సర్వే అంటే ఏంటో కూడా తెలియదు అన్నట్లు సాగుతోంది చంద్రబాబు సర్కార్ వ్యవహారం. సర్వే అంతిమ లక్ష్యాన్ని నీరుగారుస్తోంది చంద్రబాబు సర్కార్' అని ధ్వజమెత్తారు వైఎస్ జగన్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమం కోసం తాను చేసిన ప్రయత్నాలు, తీసుకున్న చర్యలను జగన్ సవివరంగా వివరించారు. గ్రామాల్లో సచివాలయ నిర్మాణాలు మొదలుకొని, వాటిల్లో ఒక్కోదాంట్లో పది మంది సిబ్బంది నియామకాలను కూడా ఆయన గుర్తు చేశారు. సమగ్ర భూ సర్వే విజయవంతం అయ్యేందుకు రికార్డు స్థాయిలో 40 వేల మంది సిబ్బందిని పురమాయించామని చెప్పారు. సిబ్బంది మొత్తానికి ఆధునిక టెక్నాలజీపై శిక్షణ ఇప్పించేందుకు సర్వే ఆఫ్ ఇండియాతో ఒప్పందం కూడా చేసుకున్నామని, హెలికాప్టర్లు, డ్రోన్లతో సర్వే నిర్వహించామని జగన్ వివరించారు. 'మా హయాంలోనే మొదటిసారి డ్రోన్లతో సర్వే జరిగింది. కోట్ల సర్వే రాళ్లను ఉచితంగా రైతులకు అందించాం. వాటిపై భూసర్వే-భూరక్ష అని రాయించాం' అని తెలిపారు. సర్వేలో ఎక్కడా రాజీ పడలేదని, భూమి కొలతల్లో ఐదు సెంటీమీటర్ల తేడా కూడా లేకుండా కచ్చితమైన సర్వే చేశామన్నారు. ఇందుకోసం రూ.ఆరు వేల కోట్లు ఖర్చయినా వెనుకాడలేదని... ఈ కృషిని గుర్తించే కేంద్ర ప్రభుత్వం ఎ÷-లాటినమ్ గ్రేడ్ ఇచ్చిందని, రూ.400 కోట్ల రాయితీ కూడా వచ్చిందని తెలిపారు. 2023 డిసెంబర్‌లో పార్లమెంట్ సాక్షిగా కేంద్రమే ఈ ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినాసరే.. చంద్రబాబు తన పాత అలవాటు ప్రకారం 'అంతా నేను చేశాను' అంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో తన హయాంలో జరిగిన భూముల రీసర్వేను ఎన్నో రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు కొనియాడాయని జగన్ తెలిపారు. కేరళ, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర అధికారులు కూడా అధ్యయనం జరిపారని, సర్వే ఆఫ్ ఇండియా, నీతి ఆయోగ్, సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఈ సర్వేను ఎంతగానో మెచ్చుకున్నారని చెప్పారు.

# గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమావేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశంపై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెదిరించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని పుతిన్ చెప్పారు. 1917లో డెన్మార్క్.. వర్జిన్ దీవులను అమెరికాకు విక్రయించింది. 1867లో రష్యా.. అలస్కాను యూఎస్‌కు 7.2 మిలియన్ డాలర్లరకు అమ్మిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పుతిన్. గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి ట్రంప్ ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'పై కూడా పుతిన్ స్పందించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందిన పత్రాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ శాంతి భద్రత కోసం చేసే ప్రయత్నాలకు రష్యా ఎప్పుడూ మద్దతిస్తుందన్నారు. గాజా శాంతి ప్రణాళికకు 1 బిలియన్ డాలర్ల సొమ్ము విరాళంగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా పుతిన్ ప్రకటించారు.

# పార్టీ నేతలకు కీలక సూచన చేసిన పవన్ కల్యాణ్

జనసేన పార్టీపై ఎటువంటి దుష్టశక్తుల ప్రభావం పడకుండా జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు కాపు కాస్తున్నారని... పార్టీ పట్ల వారికున్న నిబద్ధత చాలా గొప్పదని ఏపీ డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీకి చెందిన కొందరు కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. సంస్థాగత అంశాలపై నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేన పార్టీకి ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేకంగా వివాహేతర సంబంధాలు వంటి వ్యక్తిగత అంశాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ విధమైన నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాలని సూచించారు.

# లిక్కర్ స్కాంలో నాకు సంబంధం లేదు

లిక్కర్ స్కాం అంశంలో తనకు ఎలాంటి సంబంధం లేదని వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. తన దృష్టిలో అసలు లిక్కర్ స్కాం అనే విషయమే లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. లిక్కర్ స్కాంలో పాల్గొన్నవారే అసలు విషయాలు చెప్పాలని ఈడీ అధికారులకు తాను సూచించానని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ విచారణలో తన స్టేట్‌మెంట్‌ను ఈడీ రికార్డు చేసిందని, భవిష్యత్‌లో మరోసారి తనను పిలిచే అవకాశం కూడా ఉందని చెప్పారు. వైసీపీ పార్టీ అంతర్గత వ్యవహారాలపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో నెంబర్-2 స్థానం అనేది ఉండదని, పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డే ఒకటి నుంచి వంద వరకు అన్నీ అన్నట్టుగా వ్యవహరిస్తారని చెప్పారు. పార్టీ లోపల తాను ఎదుర్కొన్న అవమానాలను తట్టుకోలేకే వైసీపీని వీడినట్లు వెల్లడించారు. తనపై వందల కోట్ల రూపాయలు దోచుకున్నానని ఆరోపణలు చేస్తున్నారని, అయితే తన ఆస్తుల వివరాలన్నింటినీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అలాగే, అరబిందో సంస్థలకు సంబంధించిన వ్యాపారాలు తనవి కాదని, ఇంకా ఎలాంటి అనుమానాలున్నా దర్యాప్తు చేసుకోవచ్చని సవాల్ విసిరారు.రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్నానన్న ప్రచారాన్ని విజయసాయిరెడ్డి ఖండించారు. తాను రాజకీయ సన్యాసం తీసుకోలేదని, వచ్చే జూన్ 25 తర్వాత మళ్లీ రాజకీయాల్లోకి రీఎంట్రీ ఇస్తానని తెలిపారు. రాజకీయంగా తన భవిష్యత్ ప్రణాళికలను అప్పటివరకు వెల్లడించబోనని కూడా ఆయన పేర్కొన్నారు. అధికారం రాక ముందు వరకు జగన్మోహన్ రెడ్డి నాకు నెంబర్ 2 స్థానమే ఇచ్చారని విజయసాయి రెడ్డి తెలిపారు. గుండెల్లో పెట్టుకుని చూశారు.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఏర్పాడి.. నాపై లేనిపోనివి చెప్పారు.. నేను నమ్ముతున్న వేంకటేశ్వర స్వామి మీద ఒట్టు వేసి చెప్తున్నా.. అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచే నన్ను పక్కన పెట్టారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి కి లిక్కర్ స్కాం గురించి తెలియదు.. తెలిసి ఉంటే.. ఆయన ఊరుకోరు అని చెప్పుకొచ్చారు. జగన్ నన్ను దూరం పెట్టడాన్ని తట్టుకోలేక.. అవమానం, మనస్థాపంతోనే పార్టీ నుంచి బయటకు వచ్చాను అని చెప్పగా.. ఈ విషయం రికార్డ్ చేశారని విజయసాయి రెడ్డి అన్నారు. అయితే, నా ఆస్తుల వివరాలు అన్నీ ఇఆ అధికారులకు ఇచ్చాను అని మాజీ ఎంపీ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఇవి కాకుండా నాకు ఏవైనా ఆస్తులు ఉంటే.. ఎలాంటి చర్యలకు ఐనా సిద్ధమని చెప్పాను.. నాకు అక్రమ ఆస్తులు ఉన్నాయి అని వస్తున్న ఆరోపణలు అన్నీ చంద్రబాబు చేస్తున్నవే.. నాకు అక్రమ ఆస్తులు ఉన్నాయని నిరూపిస్తే.. నేను రాజకీయాల నుంచే తప్పుకుంటానని తెలిపా.. నేను ఎట్టి పరిస్థితుల్లో రాజకీయాల నుంచి తప్పుకోను.. భవిష్యత్ ప్రణాళిక ఏంటో త్వరలో మీడియా ముందు ప్రకటిస్తాను.. తిరిగి రాజకీయ ప్రవేశం చేస్తానని విజయసాయి చెప్పుకొచ్చారు. కాగా, చంద్రబాబు ప్రభుత్వం.. కక్ష పూరిత చర్యలకు పాల్పడుతోంది అని విజయసాయి రెడ్డి ఆరోపించారు. సాయిరెడ్డి అనే వ్యక్తి.. వెనక్కి తగ్గే వాడిని కాను.. అధికారం శాశ్వతం కాదు.. జగన్ అధికారంలోకి రాగానే.. 25 ఏళ్ల పాటు అధికారంలో ఉంటా అనుకున్నాడు.. చంద్రబాబు, లోకేష్ కూడా ఇప్పుడు మరో 25 ఏళ్ళు మేమే ఉంటామని అనుకుంటున్నారు.. జగన్ చుట్టూ.. కోటరీ ఉన్నంత వరకు అధికారంలోకి రాడు అని జోస్యం చెప్పాడు. కూటమిని విడగొట్టాలి.. అప్పుడే జగన్ కి అధికారం సాధ్యం.. నేనేదో కొత్త పార్టీ పెట్టి.. చంద్రబాబు ఆర్థిక సహాయం తీసుకుంటూ.. పని చేస్తున్నా అని కొందరు జర్నలిస్టులు అంటున్నారు.. అలా కామెంట్ చేస్తున్న వాళ్ళు.. వైసీపీ పేటీఎం బ్యాచ్ అని సాయి రెడ్డి మండిపడ్డారు.

# సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు(గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.

# ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25 నిమిషాలకు హైదరాబాద్ కు చేరుకోనున్నారు. మొత్తంగా నాలుగు రోజుల దావోస్ పర్యటనలో 36కు పైగా కార్యక్రమాలకు సీఎం హాజరయ్యారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో 3 సమావేశాల్లో పాల్గొన్న చంద్రబాబు.. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక వద్ద ఆర్సెలార్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం సీఈఓ అర్వింద్ కృష్ణ సహా 16 దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో నిర్వహించిన 9కి పైగా సెషన్స్, సమావేశాల్లో పాల్గొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక నుంచి ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక రంగ పోకడలు, పారిశ్రామిక వేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు ఉపకరించాయని సీఎం చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ను మరింత విస్తరించేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పాలసీలను అంచనా వేసేందుకు కూడా సదస్సు దోహదం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2025 దావోస్ పర్యటన ద్వారా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారం అయ్యాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు జరిగిన సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసాయం, టూరిజం లాంటి రంగాల్లో ఏపీ సాధిస్తున్న విజయాలను వనరుల్ని సమర్థంగా వివరించామని పేర్కొన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రపంచ దిగ్గజ సంస్థలు భారత్ వైపు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. యువ శక్తి, సమర్థ నాయకత్వం, పాలసీల కారణంగా ప్రస్తుతం ప్రతీ రంగంలో భారత్ లో కంపెనీలకు అవకాశాలు పెరుగుతున్నాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

ఇక, యూరప్ లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని వారిలో చంద్రబాబు ఆత్మవిశ్వాసం నింపారు. ఇక, దావోస్ వేదికగా జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులకూ ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చారు. అయితే, రేపు ఉదయం 8.25 గంటలకు హైదరాబాద్ చేరుకుని.. అక్కడి నుంచి అమరావతికి బయల్దేరనున్నారు. ఉదయం 11.30 గంటల నుంచి అమరావతి సచివాలయంలో అధికారిక కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొంటారు.

# లోయలో పడిన ఆర్మీ వాహనం..

జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.

# అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్కు

క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగమని మంత్రి లోకేశ్ అన్నారు. నైపుణ్యాలు, కొలాబరేషన్ ద్వారా క్వాంటమ్ ఆవిష్కరణలను వేగవంతం చేయడం అనే అంశంపై దావోస్ ఆర్థిక సదస్సులో చర్చ జరిగింది. ఈ చర్చలో లోకేశ్ ప్రసంగించారు. 2024లో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్న క్వాంటమ్ కంప్యూటింగ్ మార్కెట్ 2025లో 41 శాతం వృద్ధితో 3.77 బిలియన్ డాలర్లకు చేరుకుందని పేర్కొన్నారు. ప్రపంచ క్వాంటమ్ కంప్యూటింగ్ మార్కెట్ 41.8 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో 2030 నాటికి 20 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. రాజధాని అమరావతిలో జూలై నాటికి దక్షిణాసియాలో మొట్టమొదటి, అత్యంత శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్ 133 క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటమ్ కంప్యూటింగ్ సిస్టమ్-2ను ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. ఇది భారత్‌లో మొట్టమొదటి డెడికేటెడ్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్కు కేంద్రమని పేర్కొన్నారు. 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గ్లోబల్ క్వాంటమ్ ల్యాబ్‌లతో పరిశోధనా కేంద్రాలు, ప్రముఖ కంపెనీలతో ఉమ్మడిగా పీహెచ్‌డీ, పోస్ట్-డాక్టోరల్ ప్రోగ్రామ్‌లు, 50వేలకు పైగా అభ్యాసకుల కోసం క్వాంటమ్ రెడీ స్కిల్లింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 3 దశల్లో క్వాంటమ్ నైపుణ్య పైప్‌లైన్‌ను నిర్మిస్తామన్నారు. ఇది ఉన్నత పరిశోధన ఆవిష్కరణలను కవర్ చేసే ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ తయారీ, ఎగుమతులే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్టు తెలిపారు.

# స్వల్పంగా దిగివచ్చిన బంగారం ధరలు

బంగారం.. వెండి ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. గత కొద్దిరోజులగా ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. గోల్డ్, సిల్వర్ పోటాపోటీగా రాకెట్‌లా దూసుకుపోయాయి. సరికొత్త రికార్డ్‌లు సృష్టిస్తూ కొనుగోలుదారులను బెంబేలెత్తించాయి. అలాంటిది బుధవారం అగ్ర రాజ్యాధినేతల నుంచి వచ్చిన సానుకూల ప్రకటనలు పసిడి పరుగులకు బ్రేక్‌లు పడేలా చేశాయి. భారతదేశంతో వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకుంటున్నట్లు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా లేయెన్ ప్రకటించారు. అలాగే అతి త్వరలో భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం పూర్తవుతుందని ట్రంప్ ప్రకటించారు. ఈ ఇద్దరి నేతల ప్రకటనతో బంగారం, వెండి ధరలు దిగొచ్చినట్లుగా కనబడుతోంది. ఈరోజు తులం గోల్డ్‌పై రూ.2,290 తగ్గగా.. కిలో వెండిపై రూ.5,000 తగ్గింది.ఇది కూడా చదవండి: ÷సబీపూ: 'బోర్డ్ ఆఫ్ పీస్'పై అగ్ర రాజ్యాలు ఘర్షణ.. కారణమిదేనా..!? తులం గోల్డ్‌పై రూ.2,290 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,54,310 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.2,100 తగ్గడంతో రూ.1,41,450 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,720 తగ్గడంతో రూ.1,15,730 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక సిల్వర్‌కు బ్రేకులు పడ్డాయి. ఈరోజు కిలో వెండిపై రూ.5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.3,25, 000 దగ్గర అమ్ముడవుతోంది.

# ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

## మావోయిస్టుల ఏరివేత ముమ్మరం

## సారండా అడవుల్లో భద్రతా దళాల వేట

## 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం

ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిర్మూలన చర్యలను ముమ్మరం చేశాయి. ఝార్ఖండ్‌లో జరిగిన ఈ తాజా ఎన్‌కౌంటర్‌ను కూడా ఈ ఆపరేషన్లలో భాగంగానే అధికారులు చూస్తున్నారు. మృతుల గుర్తింపు, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ ఘటనతో మావోయిస్టుల ఏరివేత దిశగా మరో కీలక ముందడుగు పడినట్లయిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# నేడు కేరళ పర్యటనకు ప్రధాని మోడీ

## ఎన్‌డిఎ కూటమిలో చేరిన ట్వంటీ20 పార్టీ

ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన కేరళలో బీజేపీకి మరింత బలం చేకూరే కీలక పరిణామం చోటుచేసుకుంది. ట్వంటీ20 పార్టీ లాంఛనంగా ఎన్డీయే కూటమిలో గురువారంనాడు చేరింది. బీజేపీ కేరళ చీఫ్ రాజీవ్ చంద్రశేఖర్‌ను ట్వంటీ20 చీఫ్ సాబూ ఎం జాకబ్ కలుసుకుని ఎన్డీయేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. శుక్రవారం ప్రధాని కేరళ పర్యటనకు వస్తున్న సందర్భంగా ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. జాబూ ట్వంటీ20 పార్టీతో పొత్తును చంద్రశేఖర్ స్వాగతించారు. ఎన్డీయే విజన్‌కూ, సాబూ విజన్‌కు చాలా దగ్గర సామీప్యం ఉందని, సాబూ చేరికతో అభివృద్ధి చెందిన కేరళ నిర్మాణం దిశగా చేస్తున్న తమ ప్రయత్నాలకు మరింత బలం చేకూరుతుందని అన్నారు. అభివృద్ధి, ప్రగతి, నిజమైన ప్రజాసేవకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ/ఎన్డీయే కట్టుబడి ఉన్నాయని, తమ అభివృద్ధి సిద్ధాంతాలను విశ్వసించే ప్రతి ఒక్కరూ తమకు సహజ భాగస్వాములేనని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చంద్రశేఖర్ పేర్కొన్నారు. విజయవంతమైన పారిశ్రామికవేత్తగా, ఉపాధి సృష్టికర్తగా, రాజకీయ నేతగా సాబూను తాను ఎంతగానో అభిమానిస్తానని చెప్పారు. 'వికసిత కేరళం' విజన్ ఇప్పుడు కేరళ అంతటా ప్రతిధ్వనిస్తోందనడానికి ఎన్డీయేలో సాబూ చేరికే నిదర్శనమని అన్నారు. కాగా, రాష్ట్రంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరువనంతపురం మేయర్ పోస్టును బీజేపీ సొంతం చేసుకోవడం ఆ పార్టీ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపింది. షెడ్యూల్ ప్రకారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 23వ తేదీ శుక్రవారంనాడు కేరళలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో పలు కొత్త ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు. బహిరంగ సభలోనూ పాల్గొంటారు.

# సుందరయ్య కాలనీలో నీటి బోరు కు సీసీ రోడ్డు ఏర్పాటు కు భూమి పూజ.




## ప్రారంభ పూజా కార్యక్రమం లో పాల్గొన్న డోన్ ఎంఎల్ఏ కోట్ల

**బేతంచెర్ల జనవరి 22 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణం చివర, బల పాల పల్లె కు పోవు రోడ్ ప్రక్కనే ఉన్న, సుందరయ్య కాలనీలో గురువారం కొత్తగా వేయు నీటి బోరుబావికి మరియు సీసీ రోడ్డు వేయుటకు భూమి పూజా కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి హాజరై భూమి పూజా కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల మౌలిక సదుపాయాల అభివృద్ధే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సుందరయ్య కాలనీలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు, సీసీ రోడ్డు నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని, నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య,పట్టణ టిడిపి అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, టిడిపి నాయకులు భీమేశ్వర రెడ్డి, ఉన్నం రఫు కులోత్తమ రావు, మేకల నాగరాజు, కౌన్సిలర్ రామ్ గోపాల్,జాకిరుల్లా బేగ్, తిరుమలేష్ చౌదరి,బిజెపి జిల్లా కార్యదర్శి పి. నాగ మోహన్ రెడ్డి,బేతంచెర్ల మండల తహసీల్దార్, ఎంపీడీఓ,నగర పంచాయితి కమీషనర్ హరిప్రసాద్,ఇంజనీర్ మహేష్ కుమార్,మండల, పట్టణ అధికారులు, టీడీపి నాయకులు,టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లకు తక్షణమే స్పీడ్ లాక్ సిస్టాన్ని అమలు చేయాలి

## ఫిట్నెస్ లేని బస్సులను వెంటనే సీజ్ చేయాలి

**సిరివెళ్ల (నంది పత్రిక)** రోడ్లపై వెళ్లే ప్రయాణాల్లో బస్సుల ప్రయాణం పేద,మధ్య,తరగతి, కుటుంబాలు తక్కువ ఖర్చుతో బస్సుల్లో ప్రయాణం చేసేవారు. అటువంటి బస్సుల్లో ఇప్పుడు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. వరుస సంఘటనలో ఎక్కువ శాతం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు మాత్రమే ప్రమాదానికి గురవుతున్నాయని దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనని నేషనల్ స్టూడెంట్ ఫెడరేషన్ (చీూఖీ)జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చిన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు120, నుంచి130 వరకు హై స్పీడ్ పోవడం వలన స్టీరింగ్ కంట్రోల్ కాకపోవడం వలన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి ఆ విధంగా జరగకుండా ట్రావెల్స్ బస్సులకు మినిమం స్పీడ్ 60 మాత్రమే బస్సు వెళ్లే విధంగా స్పీడ్ లాక్ చేసి ప్రయాణికుల ప్రజల ప్రాణాలకు ప్రభుత్వం మరియు రవాణా శాఖ అధికారులు భరోసా కల్పించే విధంగా చేసి అదేవిధంగా కొంతమంది డబ్బే ధనార్జనంగా వ్యవహరిస్తూ ఫిట్నెస్ లేని బస్సులను కూడా రంగులతో ఆకర్షించే విధంగా చేసి రోడ్లపై తిప్పుతూ అమాయక ప్రజల ప్రాణాలు బలికొంటున్నారు. అటువంటి బస్సులను తక్షణమే గుర్తించి వాటిని సీజ్ చేసి వాటిని నడుపుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా రవాణా శాఖ అధికారులు వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిరంజన్,పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, శేఖర్ పాల్గొన్నారు



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎండోక్రైనాలజీ విభాగం నందు ట్యూమర్ శస్త్రచికిత్స విజయవంతం

## ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ & సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఎండోక్రైనాలజీ విభాగం నందు అనంతపూర్ జిల్లా హెచ్. సిద్ధాపురం గ్రామానికి చెందిన మంగళి తులసి గత ఆరు సంవత్సరాలుగా తీవ్రమైన శరీర నొప్పులు, కండరాల బలహీనతతో బాధపడుతూ, చివరకు మంచానికే పరిమితమయ్యారు. పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నప్పటికీ ఉపశమనం లభించలేదని తెలిపారు. ఆసుపత్రిలో ఆమెకు సమగ్ర వైద్య పరీక్షల తరువాత ట్యూమర్ ఇండ్యూస్డ్ ఆస్టియోమలేసియా' అనే అరుదైన వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఆధునిక గాలియం68 డోటాటేట్ పీఈటీ స్కాన్ ద్వారా ప్రీసాక్రల్ ప్రాంతంలో ట్యూమర్‌ను గుర్తించారు.ఎండోక్రైనాలజీ మరియు సర్జికల్ ఆంకాలజీ విభాగాల వైద్యులు సమన్వయంతో మల్టీడిసిప్లినరీ విధానంలో చికిత్స అందించి, శస్త్రచికిత్స ద్వారా ట్యూమర్‌ను విజయవంతంగా తొలగించారు అని అన్నారు.శస్త్రచికిత్స అనంతరం 24 గంటల్లోనే రోగి ఆరోగ్య పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించిందని రక్తంలోని కీలక విలువలు సాధారణ స్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు.ఒక వారం వ్యవధిలో ఆమె స్వయంగా తనంతటా తానే నడవగలిగే స్థాయికి చేరుకొని, రోజువారీ పనులు స్వయంగా చేసుకునే స్థితికి చేరుకున్నారని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యుల సేవలతో మరియు అరుదైన వ్యాధులకు విజయవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై మరింత విశ్వాసం ఉంచాలని కోరారు.ఎండోక్రైనాలజీ మరియు సర్జికల్ ఆంకాలజీ విభాగపు వైద్యులను అభినందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ వెంకటరమణ, ఎండోక్రైనాలజీ విభాగపు హెచ్ఓడి, డా.శ్రీనివాసులు, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ చైతన్య డాక్టర్ బిసన్న తదితరులు పాల్గొన్నారు.

# నైనీ కోల్ మైన్స్ టెండర్ నోటిఫికేషన్ రద్దు

ఒడిశాలోని నైనీ బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్ ను రద్దు చేస్తున్నట్లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సీసీఎల్) తాజాగా ప్రకటించింది. పాలనాపరమైన కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నైనీ కోల్ మైన్స్ టెండర్ల విషయంలో ఇటీవల తీవ్ర ఆరోపణలు రావడంతో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పందించి టెండర్లు రద్దు చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం.. ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా టెండర్ రద్దు చేస్తున్నట్లు ఎస్ సీసీఎల్ ప్రకటించింది. మరోవైపు, నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సింగరేణి పాలకమండలిని ప్రశ్నించింది. టెండర్ల విషయంలో అవినీతి ఆరోపణలు ఎందుకు వస్తున్నాయని, సైట్ విజిట్ ధృవీకరణ పత్రాలు ఎందుకు ఇవ్వడం లేదని సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్ నిలదీశారు. టెండర్ల ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, నిబంధనలు, టెండర్లపై పాలక మండలిలో చర్చించి మరోసారి నిర్ణయం తీసుకుంటామని సింగరేణి అధికారులు వివరణ ఇచ్చారు.

# 3,330 రంగురాళ్ళతో నేతాజీ చిత్రం




**నంద్యాల ప్రతినిధి. జనవరి 22. (నంది పత్రిక ):**నంద్యాలకు చెందిన పల్లా రమేష్, స్వర్ణ దంపతుల కుమార్తె సాయి భవతి ఇంటర్ చదువుతుంది. కోటేష్ ఆర్ట్ అకాడమీలో చిత్రకళలో శిక్షణ తీసుకుంటుంది. జనవరి 23న స్వాతంత్ర సమర యోధులు సుభాష్ చంద్రబోష్ జయంతి సందర్భంగా ఆర్ట్ అకాడమీలో 13 అంగుళాల పొడవు,10 అంగుళాల వెడల్పు గల డ్రాయింగ్ చార్టు మీద 0.3 యం. యం సైజు గల కుందన్ అనే రంగురాళ్లను క్రమంగా అతికిస్తూ నేతాజీ చిత్రాన్ని తయారు చేసింది. ఈ చిత్రానికి 3,330 రంగురాళ్లను వాడింది. ఈ బొమ్మ తయారు చేయడానికి 4 గంటల సమయం పట్టింది. ఈ సందర్భంగా అమ్మాయి గురువు ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోష్ నేతాజీగా ప్రసిద్ధి చెందిన భారత స్వాతంత్ర సమర యోధులు. బ్రిటిష్ వారిపై వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి, మహా వీరుడు. తన జీవితాన్ని దేశానికీ అర్పించిన మహనీయులు.“అజాద్ హింద్ ఫౌజ్ “ను స్థాపించి నేతాజీ గా ప్రసిద్ధి చెందారు.“జై హింద్ “అనే నినాదం ఇచ్చారు. అటువంటి మహనీయుని గురించి స్టూడెంట్స్ కు తెలియజేయాలని ఉద్దేశ్యంతో నేతాజీ చిత్రాన్ని ఇలా వినూత్నంగా వేయించాను.మా చిన్నారి సాయి భవతి చాలా చక్కగా చేసింది. హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నాను. చిన్నారి సాయి భవతి మాట్లాడుతూ నాకు స్వాతంత్ర సమర యోధులు నేతాజీ అంటే చాలా ఇష్టం. అందుకే మా గురువు గారి ఆధ్వర్యంలో నేను ఇలా వినూత్నంగా ఆయన బొమ్మను తయారు చేసి ఆ మహా నీయునికి చిత్ర నివాళులు అర్పించాను.

# “చంద్రబాబు గారిపై అభిమానంతో బండ్ల గణేష్ చేపట్టిన సంకల్పయాత్రకు సంఘీభావం తెలిపిన చీఎం. ఫిరోజ్“



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 22 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిపై అపారమైన అభిమానంతో సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ గారు దేవుడికి మొక్కు చెల్లించేందుకు షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు చేపట్టిన ‘సంకల్పయాత్ర’కు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీఎం ఫిరోజ్ గారు మార్గమధ్యలో బండ్ల గణేష్ గారిని కలుసుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సంకల్పయాత్ర విజయవంతంగా పూర్తికావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ, ఆ భగవంతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి సంపూర్ణ ఆరోగ్యం, శాంతి, దీర్ఘాయుష్షు ప్రసాదించి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు శక్తిని ప్రసాదించాలని చీఎం ఫిరోజ్ గారు కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతీ కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వి పాడపాటి గారు పాల్గొన్నారు

# రక్తం చిమ్మిన రహదారి

## ప్రైవేట్ ట్రావెల్ బస్ కంటైనర్ డి. ముగ్గురు మృతి 15 మంది గాయాలు




**శిరివెళ్ల : (నంది పత్రిక)** ఇటీవల జాతీయ రహదారులు మృత్యు గోషకు నిలయాలుగా మారుతున్నాయి. నిద్రమత్తులో ఉన్న ప్రయాణాలు శాశ్వతంగా తిరిగిరాని లోకాలకు వెళుతున్నాయి.. రెప్పపాటులో జరుగుతున్న ప్రమాదాలు జాతీయ రహదారులపై ప్రాణాపాయ స్థితిలో అర్ధనాదాలు మారుమోగుతున్నాయి. రక్షణ కవచంగా ఉండాల్సిన ట్రావెల్ బస్సులు క్షణాల్లో కాలి బూడిద అవుతున్నాయి. ఇటీవల జాతీయ రహదారులపై జరిగిన ట్రావెల్ బస్సుల ప్రమాదాలు మరువకముందే నంద్యాల జిల్లా సిరివెళ్ల మండల కేంద్రంలోని 40వ జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ట్రావెల్ బస్సు కంటైనర్ను ఢీకొనడంతో ముగ్గురు కాలీ బూడిద కాగా మరో 15 మందికి గాయాలైనట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సెరైన్ పేర్కొన్నారు. నెల్లూరు నుండి హైదరాబాదుకు ప్రయాణికులతో వెళుతున్న ట్రావెల్ బస్సు యొక్క టైర్ బ్లాస్ట్ కావడం వల్ల అదుపుతప్పి డివైడర్ను దాటి రైట్ సైడ్ రహదారిపై వస్తున్న కంతేరు కంటైనర్ని బలంగా ఢీ కొట్టింది. కంటైనర్ పల్టీలు కొడుతూ సర్వీస్ రోడ్డుపై పడగా రెండు వాహనాల్లో మంటలు వ్యాపించాయి. రెప్పపాటులో జరిగిన ప్రమాదం కళ్ళముందే అగ్ని కిలలు పొగ మంటలు ఎగిసిపడుతూ క్షణాల్లో ట్రావెల్ బస్సు కంటైనర్ ఖాళీ బూడిద అయ్యాయి. గత ప్రమాదాలను గుణపాటాలుగా నేర్చుకొని అప్రమత్తమైన ప్రయాణికులు ప్రజలు ట్రావెల్ బస్సు అద్దాలను పగులగొట్టి ప్రయాణికుల ప్రాణాలు కాపాడారు. అప్పటికే ట్రావెల్ బస్సు డ్రైవర్లు కంటైనర్ డ్రైవర్ అభిషేక్ 38,నవీన్ 40, బస్సు డ్రైవర్ భాస్కర్ 40, అక్కడికక్కడే కాళీ బూడిద కాగా 15 మంది ప్రయాణికులు గాయాలతో బయటపడ్డారు. 40వ జాతీయ రహదారిపై అర్ధరాత్రి అర్ధనాదాలు మిన్నట్టడం పొగ మంటలు బలంగా వ్యాపించడం వల్ల భయానక వాతావరణం ఏర్పడింది. సమాచారం అందుకున్న సిరివెళ్ల ఎస్.ఐ.మధుసూదన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రాము వెంటనే స్పందించి జిల్లా ఎస్పీ మరియు ఆళ్లగడ్డ డి.ఎస్.పి తదితర అధికారులకు సమాచారం అందించారు. వెంటనే సహాయక చర్యల్లో నిమగ్నమయ్యి నంద్యాల సిరివెళ్ల ఆర్లగడ్డ సమీప మండలాలలో ఉన్నటువంటి అంబులెన్స్లకు సమాచారం అందించారు. త్రుటిలో ప్రాణాలు దక్కించుకొని కాలిన గాయాలతో మొరపెట్టుకుంటున్న ప్రయాణికులను నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. 40వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే స్పందించిన పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖకు సమాచార అందించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.

**సిరివెళ్ల మెట్ట వద్ద అగ్నికి ఆహుతి అయిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.** నెల్లూరు నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు టైర్ బ్లాస్ట్ కావడంతో బస్సు అదుపు తప్పి డివైడర్ దాటి అవతల వైపుకు వెళ్లి లారీని ఢీకొన్న ఘటనలో ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనలో ముగ్గురు మృతి చెందగా, 15 మందికి పైగా తీవ్ర గాయాలు అవ్వడంతో 108 అంబులెన్స్ లో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమయంలో బస్సులో ఉన్న 36 మంది ప్రయాణికులు. ట్రావెల్స్ బస్సు నెల్లూరు నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు గా గుర్తింపు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ సునీల్ షేరన్.. ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఫరూక్ సంఘటన స్థలాన్ని పరిశీలించి మెరుగైన వైద్యం చేయాలని ఆదేశించారు.

# ఈనెల 24న స్వచ్ఛరథం వచ్చేస్తుంది




**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 22 :** మీ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ పుస్తకాలు అట్ట పెట్టెలు లాంటి వస్తువులు బయటపడేస్తున్నారా? పొరపాటున కూడా వాటిని బయటపడేయకండి. ఎందుకంటే ఈ వ్యర్థ్యాలకు సంబంధించి తగిన వస్తువులను మీకు అందజేస్తారు. స్వచ్ఛరథం పేరట రాష్ట్ర ప్రభుత్వం నూతన పథకానికి శ్రీకారం చుట్టనున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ఈనెల 24న లాంచనంగా ప్రారంభం కానున్నది. స్వచ్ఛరథం పేరున ప్రతి మండలానికి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈ వాహనం అన్ని గ్రామాలలోనూ పర్యటిస్తుంది. ఇంట్లో ఉన్న వ్యర్థ పదార్థాలను ఈ వాహనంలో డ్రైవర్ కు అందజేస్తే అందుకు అనుగుణంగా ఇంటికి అవసరమయ్యే చిన్న చిన్న వస్తువులను అందజేస్తారు. వ్యర్థాలను వీధులలోనూ మురికి కాలువలలోను పడేయకుండా గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెల కోలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నది. ఈ ప్రత్యేక వాహనం ద్వారా వ్యర్థ పదార్థాలను సేకరించడం వల్ల హరిత రాయబారులకు కూడా పని భారం తగ్గనున్నది. ఈనెల 24న స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వచ్ఛరతం కార్యక్రమాన్ని ఆయా మండల కేంద్రాలలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. మహిళలూ! ఇకనుండి మీ ఇంట్లో ఉన్న వ్యర్థాలను పారేయకుండా నిల్వ ఉంచుకోండి.

# హరిహరేశ్వర దేవాలయం విశిష్టత




**మంత్రాలయం జనవరి22 (నందిదినపత్రిక ప్రతినిధి)** భారతదేశంలోని కర్ణాటక రాష్ట్రంలో ఉన్న హరిహర్‌లో ఉన్న ఒక హిందూ దేవాలయం. ఈ ఆలయాన్ని హోయసల సామ్రాజ్య రాజు వీర నరసింహ యొక్క సేనాధిపతి, మంత్రి అయిన పోలల్వ క్రీ.శ. 12231224లో నిర్మించాడు. క్రీ.శ. 1268లో, అదే వంశానికి చెందిన రాజు నరసింహ యొక్క సేనాధిపతి అయిన సోమ ఈఆలయానికి కొన్ని చేర్పులు చేశాడు. ఈ ఆలయంలో హిందూ దేవతలైన విష్ణువు, శివుని సమ్మేళనమైన హరిహర దేవుడు కొలువై ఉన్నాడు. ఈదేవతా విగ్రహం శివుని కుడి నిలువు సగం, విష్ణువు యొక్క ఎడమ నిలువు సగం కలయికగా ఉంటుంది.ఈ విగ్రహం తన కుడి చేతిలో శివుని ఆయుధాలను, ఎడమ చేతిలో విష్ణువు ఆయుధాలను ధరించి ఉంటుంది.

# సిరిసిల్ల జిల్లాను ఎత్తేసే కుట్రలో రేవంత్ రెడ్డి ఉన్నారు: కేటీఆర్

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగరబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలపై వార్డుల ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. మెజారిటీ కాదు.. అన్ని వార్డులు గెలవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. సిరిసిల్ల ఒకప్పుడు ఎలా ఉందో, బీఆర్ఎస్ పాలనలో ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు స్పష్టంగా వివరించాలని కేటీఆర్ సూచించారు. “మన పని మనమే చెప్పుకోవాలి.. వేరే వాళ్లు చెప్పరు” అంటూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇక స్థానిక ఎన్నికలు లేవని, నేరుగా సాధారణ ఎన్నికలే ఉంటాయని గుర్తుచేస్తూ, ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. జిల్లాల పునర్విభజన పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలనే కుట్రలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ అంశం ప్రజల్లో, న్యాయవాదులు, మేధావుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. రేవంత్ పాలనను తుగ్లక్ తరహా పాలనగా అభివర్ణించారు.

## తిమ్మాపురం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవక తవకులపై సమగ్ర విచారణ జరిపించాలి



**డోన్. జనవరి 22 . (నంది పత్రిక ):**డోన్ మండలం తిమ్మాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలు అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామంలో ఉపాధి పనులు పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్ గా చెలమని అవుతూ పెత్తనం చలాయిస్తున్న శ్రీనివాసులు పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో పిడి సూర్యనారాయణకి ఆధారంతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్. జిల్లా సహాయ కార్యదర్శి బి. నారాయణ. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డోన్ మండల కార్యదర్శి. మనోహర్. అఖిల భారత యువజన సమాఖ్య డోన్ మండల కార్యదర్శి జి పృథ్వీ కుమార్ తిమ్మాపురం సిపిఐ గ్రామ శాఖ. కార్యదర్శి చల్లా సురేష్ సిబిఐ నాయకులు వరదరాజులు సూర్యచంద్ర దండగల సురేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా డోన్ మండలం తిమ్మాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు లో జరుగున్న అవినీతి అక్రమాలు పరిశీలనకు వెళ్లడం జరిగింది ఈ గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే వాళ్ళు కేవలం 9 మంది మాత్రమే పనులు చేస్తుంటే మస్టర్ లో మాత్రం ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్నా శ్రీనివాసులు తనకు ఇష్టం వచ్చిన వారికి అంటే దదాపుగా 54 మందికి హాజరు వేయడం జరిగింది.(నిన్న అనగా 21- 01- 2026 వ తేదిన కూడా 9 మంది మాత్రమే పని చేస్తే 54 మందికి హాజరు వేశాడు) ఈరోజు పని జరిగే ప్రాంతం దగ్గరకు ఉదయం 8 .వెళ్తే అక్కడ ఎవరు లేరు అక్కడ ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్నా శ్రీనివాసులు అడిగితే నిర్లక్ష్యం గా మేము అంతే మాకు ఇష్టమైన వాళ్ళకు వేస్తాము అని సమాధానం చెప్తున్నాడు. దీనిపై డోన్ ఏపిఓ కి ఫోన్ లో సమాచారం ఇచ్చాము దీనిపై వెంటనే ఎంపిడిఓ గారు ఏపిఓ వెంటనే అక్కడ జరిగిన అవినీతి అక్రమాలపై పరిశీలించి చర్యలు తీసుకొని ఫీల్డ్ అసిస్టెంట్ గా చలామణి అవుతున్నా శ్రీనివాసులు పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

### ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలి ప్రిన్సిపాల్ స్రవంతి

### ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష



**పఠాన్ చెరు, జనవరి 22** రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో బీసీ,ఎస్సీ, ఎస్టీ ఏడాదికి సీట్లు భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు జనవరి, 25 వరకు గడువు పొడిగించారు. బీసీ గురుకుల మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ గురుకుల మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల అల్లాదుర్గ్, ఐనోల్ ప్రిన్సిపాల్ బి.స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీకి కూడా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. అర్హత పరీక్ష ఆధారంగా విద్యార్థుల సీట్ల ఎంపిక జరుగుతుందని అన్నారు. కావున అర్హత కలిగిన బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్య పౌష్టికాహారం, యూనిఫామ్, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా అందించనున్నమని కావున అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 25వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్రవంతి కోరారు.

## బీజేపీలో పల్లంశెట్టి పండరికి కీలక బాధ్యత జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శిగా నియామకం



**పోరుమామిళ్ల జనవరి 22 నంది (పత్రిక ప్రతినిధి ):**భారతీయ జనతా పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా పల్లంశెట్టి పండరిని నియమించారు. ఈ సందర్భంగా పల్లంశెట్టి పండరి మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా పార్టీలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన తన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు స్టేట్ మార్క్ఫెడ్ డైరెక్టర్ శ్రీ వంగల శశి భూషణ్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి కి, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి కి, పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు కి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి కి, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు నారిసెట్టి నాగేంద్ర కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే తనకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను జిల్లాలోని రైతాంగ హితానికి వినియోగిస్తూ, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతులుప్రభుత్వం మధ్య వారధిగా నిలిచి ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని పల్లంశెట్టి పండరి స్పష్టం చేశారు.

## దోమల నివారణకు ఫాగింగ్

**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 22 :** గ్రామీణ ప్రాంతాలలో దోమలను నివారించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపడుతూ ఉంది. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం గురువారం సాయంత్రం రామాపురం గ్రామాన్ని సందర్శించారు. స్వీయ పర్యవేక్షణలో గ్రామంలో సాగించే పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామాలలో దోమలు పెడితే నివారించేందుకు సంత జుటూరు బండి ఆత్మకూరు గ్రామాలలో ఫాగింగ్ పనులను చేపట్టడం జరిగిందని, మిగతా గ్రామాలలో కూడా ఫాకింగ్ పనులను చేపడతామని డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం వివరించారు.



## ప్రజలందరూ 'పురమిత్ర' యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు నంది పత్రిక.....** నగర పౌరులు అరచేతిలో నగరపాలక సేవలు పొందవచ్చని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరాలు, పట్టణాల ప్రజల సౌకర్యార్థం, స్థానిక సమస్యలకు సులువుగా పరిష్కారం పొందేందుకు వీలుగా 'పురమిత్ర' యాప్‌ను రూపొందించిందని తెలిపారు. నగరపాలకకు సంబంధించిన సమస్త సేవలను కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, సులువుగా 'పురమిత్ర'లోనే సకల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇళ్లలో చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, ప్రజారోగ్యం, దోమలు, కుక్కల బెడద, రహదారులపై గుంతలు వంటి మొత్తం 119 రకాల సేవలు పురమిత్ర యాప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.దీనిని ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, అని టైప్ చేస్తే యాప్ లభిస్తుందని తెలిపారు. ఫిర్యాదులను టైప్ రూపంలోనూ లేదా వాయిస్ రూపంలోనూ పంపేందుకు అవకాశం ఉందని, సమస్య ఫోటో తీసి జతచేస్తే అది ఆటోమేటిక్‌గా ఏఐ సాంకేతికత ద్వారా సంబంధిత ప్రాంతానికి చెందిన అధికారికి చేరుతుందని వివరించారు. ఈ యాప్‌ను పౌరులందరు వెంటనే డౌన్లోడ్ చేసుకుని నగరపాలక సేవలు సులువుగా పొందాలని కమిషనర్ పిలుపునిచ్చారు. పరిశుభ్రత, తాగునీరు, లైటింగ్, డ్రైనేజీ సమస్యలు, రోడ్లపై గుంతలు వంటి అంశాలను ఈ యాప్ ద్వారా తెలియజేస్తే మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

## ఆర్టీసీ సిబ్బందిపై కడప డిపిటీవో కక్ష సాధింపు చర్య మానుకోవాలి..!

### - బస్టాండ్ భవనంలో ఆర్టీసీ సిబ్బంది రిలే నిరాహార దీక్ష

### - ఎన్ఎంయు డిపో కార్యదర్శి జి.వి..రత్నం



**నందికొట్కూరు జనవరి 22 ( నంది పత్రిక )**కడప డిపిటివో దాదాపు మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా కడప రీజినల్ లోని ఆర్టీసీ సిబ్బందిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిబ్బందిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి జి.వి.రత్నం, ప్రెసిడెంట్ ఆర్ .జనార్ధన్, ట్రెజరర్ డి .బుగ్గ నారాయణ లు అన్నారు . గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు . ఈ సందర్భంగా రీజినల్ కమిటీ మెంబర్ పబ్బతి సుధాకర్, చీఫ్ అడ్వైజర్ వైడియర్ స్వామి లు మాట్లాడుతూ కడప జోన్ లో ఉన్న అన్ని డిపోలలో ఉద్యోగ భద్రత సర్కులర్ 1/2019 అమలు చేయాలన్నారు. డ్రైవర్,కండక్టర్ మరియు మెకానికులకు ప్రమోషన్ సంబంధించి న్యాయప్రక్రియ ద్వారా వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. జోన్ పరిధి నందు ఉన్న అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. కండక్టర్ పి .లుథియమ్మ ను విధుల నుండి అక్రమంగా తొలగించిన అలిపిరి డిపో మేనేజర్ పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కండక్టర్ కృష్ణ పై కక్ష సాధింపుకు పాల్పడిన వాకాడు డిపో మేనేజర్ మరియు తిరుపతి జిల్లా డిపిటివో లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సిబ్బందికి జీవో ఎంఎస్ 70 చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈ దీక్షలో లీగల్ అడ్వైజర్ శ్రీను ,పబ్లిక్ సిటీ సెక్రెటరీ విజయుడు డ్రైవర్ లు కె.వెంకటేశ్వర్లు, మహమ్మద్, కండక్టర్ ఇస్మాయిల్ మహిళా కండక్టర్లు పుష్పావతి, నిర్మల, దేవి పాల్గొన్నారు.

## 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని కర్నూలు నియోజకవర్గంలో విద్యార్థుల్లో ఓటు హక్కు అవగాహన



**కర్నూలు, నంది పత్రిక.....**ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 137-కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ కళాశాలల్లో ఎస్సే రచన మరియు ఎలోక్యూషన్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలు కళాశాల, టౌన్ జూనియర్ కళాశాల, ఉస్మానియా కళాశాల మరియు గవర్నమెంట్ మైనారిటీ కళాశాలల్లో జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య బాధ్యతలు, ఓటు ద్వారా దేశాభివృద్ధిలో తమ పాత్ర గురించి తమ ఆలోచనలను వ్యక్తీకరించారు.ఈ కార్యక్రమాల ద్వారా యువతలో ఓటరు చైతన్యం పెంచడం, సమాచారపూరితమైన, నైతిక ఓటింగ్‌ను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకోబడింది. ఈ ఏడాది జాతీయ థీమ్ (మై ఓట్ - ఐ యామ్ ఇండియా)తో సమన్వయంగా జరిగిన ఈ కార్యక్రమాలు అత్యంత విజయవంతమయ్యాయి. ఎన్నికల నమోదు అధికారి కళాశాల ప్రధానాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు సహకారంతో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి.



## నారాయణపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెపోటుతో మృతి.

### నివాళులర్పించిన ఎంఎల్ఏ, మార్కెట్ చైర్మన్







**కేసముద్రం, జనవరి 22(నంది పత్రిక):**కేసముద్రం మండలం లోని నారాయణపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దురుసోజు ప్రతాపచారి గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన స్వగృహంలో గుండె నొప్పి రావడంతో వెంటనే అకస్మాత్తుగా ప్రైవేట్ వాహనంలో మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం జరుగగా, హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ గా పనిచేస్తున్న చిన్న కూతురు రమ్యకి వివాహము జరగలేదు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నారాయణపురం గ్రామంలోని మృతుడి స్వగృహంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి నారాయణపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాపచారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, మాజీ సర్పంచ్ ఎలిమినేటి రవీందర్, ఉపసర్పంచ్ గుగులోత్ లచ్చు నాయక్ ఉన్నారు.

## మిత్రుడి కుటుంబానికి రూ.38,600 ఆర్థిక సహాయం అందజేత.



**కేసముద్రం, జనవరి 22(నంది పత్రిక):**అమీనాపురం గ్రామానికి చెందిన బండి బాలరాజు ఇటీవల మృతి చెందడంతో, ఆయనతో కలిసి 199394 విద్యా సంవత్సరం చదువుకున్న పదవ తరగతి మిత్రులు గురువారం నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నాగరాజు మిత్రులు సేకరించిన రూ.38 వేల 600 మొత్తాన్ని బాలరాజు కూతుళు అనూష, శివాని, భార్య మంజులకు అందజేసి, మిత్రుడి కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. 199394 బ్యాచ్ అధ్యక్షుడు నల్లతీగల రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రామడుగు ధర్మచారి, ఎస్.కె. అఫ్జల్, కముటం స్వామి, రాము, వీరభద్రాచారి, కరుణాకర్, సుధాకర్, శంకర్, సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి తవ్వకాలు ఆపి రికవరీ చేయాలంటూ తాసిల్దార్, ఎస్.ఐ.లకు సర్పంచ్ పెద్ది రమణయ్య ఫిర్యాదు



**సిరివెళ్ల (నంది పత్రిక):** శిరివెళ్ల మండలం మహదేవపురం గ్రామం పరిధిలోగల సర్వ నరసింహ స్వామి ఆలయానికి వెళ్లే రహదారి మరియు పోలేరమ్మ రాస్తా పేరుతో అనాదిగా ఉన్నటువంటి రహదారిని కొందరు మట్టి వ్యాపారులు అక్రమంగా తవ్వకాలు జరిపి ఇటుకల బట్టికి అమ్మి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. సదరు విషయాన్ని జిల్లా కలెక్టర్ గారికి పలుమార్లు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ గారు స్పందించి మైనింగ్ అండ్ జియాలజీ శాఖ అధికారులకు తవ్వకాలు ఆపమని ఆదేశించిన విషయం విధితమే. ఎటువంటి అనుమతులు లేకుండా మా గ్రామ పంచాయతీ పరిధిలోని పూర్వం నుండి ఉన్న రహదారిని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా త్రవ్వేసి మట్టిని ఇటుకల బట్టిలకు అమ్ముకున్నారు. అక్రమంగా తవ్వకొని లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకొని గ్రామానికి అన్యాయం చేసిన వారి నుండి త్రవ్వకాలను ఎత్తు లోతు పొడవు తదితర దూరం కొలతలు వేసి గ్రామపంచాయతీకి డబ్బులు రికవరీ చేపించాలని గ్రామపంచాయతీ సర్పంచ్ గా తెలియజేసుకుంటున్నాను. మహదేవపురం గ్రామంలో కుల మతాలు రాజకీయ పార్టీలు వర్గాలకు అతీతంగా ఉన్నటువంటి ప్రజలకు మరియు సర్వ నరసింహ స్వామి ఆలయ సాంప్రదాయ ఉత్సవాలకు రాకపోకలకు ఉన్నటువంటి రహదారిని కొల్లగొట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తిరిగి పునరావృతం కాకుండా మట్టి తవ్వకాలు జరిపిన వారిపైన చర్యలు తీసుకొని త్రవకాలు జరిపిన మట్టి విలువను లెక్కించి రికవరీ చేసి తమ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సర్పంచ్ పెద్ది రమణయ్య అర్జి ద్వారా కోరారు.

## ఎన్‌డిఏ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది: బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

**గోపవరం జనవరి 22 (నంది పత్రిక ):**గోపవరం మండల ఎంపీపీ ,ఎంపీడీఓ తో కలిసి గోపవరం మండల సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న రైతులు , వ్యవసాయ సంబంధ విషయాల పైన , బద్వేల్ మార్కెట్ యార్డ్ లో నూతనంగా నిర్మితమైన రైతుబజార్ గురించి స్థానిక ప్రజా ప్రతినిధులతో , అధికారులతో చర్చించడం జరిగింది , రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ,ప్రతి రైతు సేవ కేంద్రంలో కనీస మద్దతు ధర పట్టిక ఏర్పాటు చేయడం జరిగింది అని ప్రతి రైతు పంట నమోదు చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ సిబ్బంది కృషి చేయాలనీ తెలపడం జరిగింది . ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు , ప్రజలు పాల్గొన్నారు .



# రిస్క్ తో వైద్యం వద్దు

## పేదల జేబులకు కత్తెర



బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 22: నంద్యాల జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ గ్రామీణ వైద్యుల వైద్యశాలలను పరిశీలించి 24 గంటలు గడవక ముందే వైద్యశాఖ మళ్ళీ రంగంలోకి దిగింది. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి వెంకటరమణ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామీణ వైద్యుల వివరాలను సేకరించే పనులలో నిమగ్నమయ్యారు. బండి ఆత్మకూరు వైద్యాధికారులు సవిత భావనారెడ్డిల సూచనల మేరకు గురువారం బండి ఆత్మకూరులో పలు ప్రైవేట్ వైద్యశాలలను ఆసుపత్రి సిబ్బంది పరిశీలించారు. మండల ఆరోగ్య విస్తరణ అధికారి మునిస్వామి, హెల్త్ సూపర్వైజర్ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ చక్రవర్తి తదితరులు పలు వైద్యశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారి నుండి వివరాలను సేకరించారు. పేద ప్రజలకు రిస్క్ తో వైద్యం చేసి రిస్కులో పడవద్దని గ్రామీణ వైద్యులను హెచ్చరించారు. వైద్యులకు సంబంధించిన ట్రైనింగ్ సర్టిఫికెట్లను కూడా పరిశీలించారు. ఎక్కువ మోతాదులో ఉన్న మాత్రలను ప్రజలకు ఇవ్వవద్దని సూచించారు. గ్రామీణ వైద్యశాలలు ప్రథమ చికిత్స కేంద్రాలు గానే నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు దినేష్ కుమార్, హేమంతా సమీరా ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంత జుటూరు ఈర్నపాడు గ్రామాలలోని ప్రైవేటు వైద్యశాలలను సందర్శించి వారిని వైద్యం విషయంలో సూచనలు హెచ్చరికలు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. మరోవైపు ఆశా వర్కర్లు సైతం గ్రామీణ వైద్యుల విషయంలో వివరాలను సేకరించే పనిలో పడ్డారు. వారికి సంబంధించిన ఆధార్ కార్డులు, విద్యకు సంబంధించిన వివరాలను సేకరించి సంబంధిత వైద్యాధికారులకు నివేదికలను సమర్పించే పనిలో పడ్డారు.

**పేదల జేబులకు కత్తెర** పేద ప్రజల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకొని కొందరు గ్రామీణ వైద్యులు పేదల జేబులకు చిల్లులు పెడుతున్నారు. వచ్చిరాని వైద్యంతో సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలు వెలివెత్తుతున్నాయి. బండి ఆత్మకూరు మండలంలో ని 19 గ్రామ పంచాయతీల పరిధిలో 36 కు పైగా గ్రామీణ వైద్యశాలలు నెలకొని ఉన్నాయి. పెద్ద ఆసుపత్రులలో శిక్షణ పొందినట్లు సర్టిఫికెట్లను సృష్టించుకుని గ్రామాలలో వైద్యమ్ చేస్తూ ఆర్థికంగా వెనకేసుకుంటున్నారన్న విమర్శలు కూడా వినవస్తున్నాయి. సంచార వైద్యశాలల తరహాలో సంకలో బ్యాగులు తగిలించుకొని గ్రామీణ వైద్యులు వైద్యం చేస్తున్నారు. రోగులను పరీక్షిస్తే ఒక రేటు మందులకు ఒకరేట్ అంటూ పేదల జేబులకు కత్తెర వేస్తున్నారు. కొంతమంది గ్రామీణ వైద్యులు ఓవైపు పరీక్షలు నిర్వహిస్తూనే పేషెంట్లకు అవసరమయ్యే మందులను కూడా వారే సరఫరా చేస్తున్నారు. గ్రామీణ వైద్యుల బారినపడి చాలామంది పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్న ఫిర్యాదు అందడంతో జిల్లా కలెక్టర్ ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం వైద్య బృందం గ్రామీణ వైద్యుల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారని సామాన్య ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



నందికొట్కూరు జనవరి 22( నంది పత్రిక) నందికొట్కూరు పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు ఆంధ్రప్రదేశ్ మార్క్ఫెడ్ డిసిసి వారి ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం ద్వారా కనీస మద్దతు ధరపై కందుల కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, కర్నూల్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సుభిక్షమైన పాలన కొనసాగుతుందన్నారు. రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రైతుల పండించిన పంటను కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కందులను రైతు సేవ కేంద్రం ద్వారా కొనుగోలు చేయడం అభినందనీయమన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, మర్క్ ఫెడ్ హరినాథ్, అగ్రికల్చర్ ఏడి గిరీష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్, ఏవో షేక్షావలి, నాయక్,టీడీపీ మండల కన్వీనర్స్ ఖాతా రమేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లింగస్వామి గౌడ్, పలు చాని మహేశ్వర్ రెడ్డి, రబ్బానీ, జాకీర్ హుస్సేన్,బ్రాహ్మణకొట్కూరు సొసైటీ చైర్మన్ మద్దూర్ హరి సర్వోత్తమ రెడ్డి, నందికొట్కూర్ సొసైటీ చైర్మన్ ముర్తుజావాలి, పగిడాల సొసైటీ చైర్మన్,దామోదర్ రెడ్డి, డిసిసి చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, లక్ష్మాపురం గ్రామ నాయకులు షమిన్, మద్దిలేటి గౌడ్, కుమ్మరి గోవిందు, క్లస్టర్ ఇంచార్జ్ నారపరెడ్డి, శ్రీనివాసరెడ్డి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# వసంత పంచమికి సర్వం సిద్ధం





కొత్తపల్లి – నంది పత్రిక : కొలను భారతీ క్షేత్రంలో నేడు జరిగే వసంత పంచమి వేడుకలకు సర్వం సిద్ధమైనట్లు ఈ ఈ నరసింహారెడ్డి, శ్రీశైలం దేవస్థానం ఏరకు ఫణిందర్ ప్రసాద్ అన్నారు. గురువారం కొలసుభారతి దేవి క్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో జరిగే వసంత పంచమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు శ్రీశైలం దేవస్థానం కొలనుభారతి క్షేత్రాన్ని దత్తత తీసుకున్న తర్వాత మొదటిసారి జరిగే వసంత పంచమి వేడుకలు అన్నారు. ఈ ఏడాది సుమారు 15 వేల నుంచి 20 వేల దాకా భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయించామన్నారు. భక్తులకు క్యూలైన్లు, వాహనాల పార్కింగ్, నీడ కోసం సేమియానాలు, ఆలయాలకు విద్యుత్ అలంకరణ, ఫ్లవర్ డెకరేషన్, భక్తులకు ఉచిత దర్శనాలు, దాతలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేకంగా చిన్నారుల అక్షరాభ్యాసాల కోసం పూలతో అక్షరాభ్యాసాలు చేసే ప్రదేశాన్ని మొత్తం అలంకరించామన్నారు. అక్షరాభ్యాసాలు చేయించుకున్న చిన్నారులకు వారి తల్లిదండ్రులకు అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. క్షేత్ర పరిసరాల్లోని సప్తశివాలయాల్లో భక్తులు పూజలు చేసుకొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా నీడ కోసం సేమియానాలు కూడా వేయించామన్నారు. చదువుల తల్లి సరస్వతి దేవాలయంలో ఉదయం 4 గంటలకు మంగళహారతి పూజతో పురోహితులు పూజలు ప్రారంభం చేస్తారన్నారు. 5 25 నిమిషాలకు శ్రీశైలం దేవస్థానం నుంచి తెచ్చిన పట్టు వస్త్రాలను శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాస రావు, చైర్మన్ రమేష్ నాయుడు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, కొలనుభారతి చైర్మన్ వెంకట నాయుడు చేతుల మీదుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తామన్నారు. అదేవిధంగా వాహనాల రాకపోకలకు, ఆవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 70 మంది పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను అత్మకూరు సీఐ మహేశ్వరరెడ్డి, తహసీల్దార్ ఉమారాణి, ఎస్ఐ జయశేఖర్లు పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూండా పకడ్బందీగా చర్యలు చేపడతామన్నారు. ।



## యాగంటి దేవస్థానానికి రూ. 50000 విరాళం



బనగానపల్లె జనవరి 22నందిపత్రిక మంచాలకట్ట గ్రామానికి చెందిన శ్రీరాములు శెట్టి గురువారం కుటుంబసభ్యులతో కలిసి దేవస్థానమునకు రూ. 50000/- విరాళం అందజేశారు. ఆలయ ఈఓ పాండురంగా రెడ్డి మరియు చైర్మన్ బండి మౌలీశ్వర రెడ్డి కి విరాళం చెక్కు ను అందజేయడం జరిగినది. ఈ నేపథ్యంలో అక్కడి అర్చకులు దాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగినది.

## వైసీపీ మైనారిటీ నాయకుడి మృతి కి నివాళి



బనగానపల్లె జనవరి 22నందిపత్రిక బనగానపల్లె పట్టణం కొండపేట కు చెందిన వైఎస్సార్సీపీ మైనారిటీ నాయకుడు సజ్జాద్ హుస్సేన్ ( 51 సంవత్సరాలు) హైదరాబాద్ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గురువారం వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సంక్షేమ హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించాలి

### తాగునీరు, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలి,
### అంగన్వాడీ లు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సరైన పౌష్టికాహారాన్ని అందించాలి
### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నంది పత్రిక.....సంక్షేమ హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సంక్షేమ వసతిగృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇరిగేషన్ అంశాలకు సంబంధించి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చేలా సంక్షేమ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా మెనూ ప్రకారం నాణ్యత కలిగినభోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. అలాగే హాస్టల్ మొత్తం పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉండాలన్నారు.. హాస్టల్ వార్డెన్ విద్యార్థుల పట్ల మంచిగా ప్రవర్తించాలని, ఈ అంశంలో వార్డెన్ లపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. తాగునీటి సౌకర్యం ఉండేలా చూసుకోవాలని, ఎక్కడైనా మరమ్మతులు ఉంటే, తన దృష్టికి తీసుకువస్తే మరమ్మతులు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు హాస్టళ్లను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయి లో వార్డెన్లతో మాట్లాడారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీ స్త్రీలకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. టేక్ హోమ్ రేషన్ ద్వారా ఇచ్చే పౌష్టికాహారం నాణ్యతతో ఉండేలా చూసుకోవాలన్నారు.. అంగన్వాడీ లకు సరఫరా చేసే పాలు, గుడ్లు, బాలామృతం తీసుకునే సమయంలో పరిశీలించి తీసుకోవాలని సిడిపిఓ లను ఆదేశించారు. సమయానికి అంగన్వాడీ కేంద్రాలను తెరవాలన్నారు. టాయిలెట్లను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తల్లిదండ్రుల నుంచి మంచి ఫీడ్బ్యాక్ వచ్చేలా చూసుకోవాలన్నారు. ఇరిగేషన్ కు సంబంధించి వ్యవసాయానికి సక్రమంగా సాగు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ ఈ లకు సూచించారు. టెలి కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ ఎస్ ఈ బాల చంద్రా రెడ్డి, హంద్రీ నీవా ఎస్ ఈ పాండురంగయ్య, ఐసిడిఎస్ పిడి విజయ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక, బిసి సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సబిహా పర్వీన్, వార్డెన్ లు, సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో మల్లికార్జున ఫర్టిలైజర్స్ ఏజెన్సీని ఆకస్మిక తనిఖీ చేసిన ఏడిఏ గిరీష్.



నందికొట్కూరు జనవరి 22( నంది పత్రిక ) నందికొట్కూరు పట్టణంలో గురువారం వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరీష్ మండల వ్యవసాయ అధికారి షేక్షావల్లి తో కలిసి మల్లికార్జున ఫర్టిలైజర్స్ ఏజెన్సీని ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏడిఏ ఎం గిరీష్ మాట్లాడుతూ మల్లికార్జున పటిలైజర్ షాప్ ను సందర్శించి తనిఖి చేయడం జరిగిందని, రికార్డు పరిశీలించిన అనంతరం సరియైన అమ్మకాలు లేని వాటిని నిలుపుదల చేయడం జరిగిందన్నారు. 10 26 26 ఎరువులు 4.35 మెట్రిక్ టన్నుల మరియు 20 20 13 ఎరువులు మూడు.85 మెట్రిక్ టన్నుల స్టాక్ ను అమ్మకాలు జరగకుండా నిలుపుదల చేయడం జరిగింది అన్నారు. నిలుపుదల చేసిన స్టాప్ విలువ 2.68, 750 రూపాయలను వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిడుతూరు మండల వ్యవసాయ అధికారి నాయక్ పాల్గొన్నారు.

# జిల్లాలో గుర్తించిన 1,61,914 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి





## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు , నంది పత్రిక......జిల్లాలో గుర్తించిన 1,61,914 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.గురువారం అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహణ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 1,61,914 నిరక్షరాస్యులను అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఏ, డ్వామా, మెప్మా ద్వారా విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి, వారికి చదువు నేర్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.. అందులో భాగంగా ఒక వాలంటీర్ 10 మందికి చదువు చెప్పాలని, మొత్తం 16,191 మంది వాలంటీర్లను ఈ కార్యక్రమం కోసం కేటాయించడం జరిగిందన్నారు.. ప్రస్తుతం ఇప్పటివరకు సుమారు 45,000 మంది అభ్యాసకుల డేటా మ్యాపింగ్ పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న 1,16,914 మందిని కూడా త్వరితగతిన మ్యాపింగ్ చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. కర్నూలు మున్సిపాలిటీ, ఆలూరు, గూడూరు, ఎమ్మిగనూరు మండలాలు సదరు మ్యాపింగ్ కార్యక్రమంలో వెనుకబడి ఉన్నాయని పురోగతి తీసుకొని వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కి సంబంధించి జిల్లాలో 7,37,221 ఇళ్లలో సర్వే పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1,15,768 ఇళ్లలో మాత్రమే సర్వే పూర్తయిందన్నారు.. మంత్రాలయం, పత్తికొండ, గూడూరు, హాలహర్వి, పెద్దకడబూరు, మద్దికెర, మరియు ఆలూరు మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి , డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ చంద్రశేఖర్ రెడ్డి , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , డ్వామా పీడీ వెంకట రమణయ్య , మెప్మా పీడీ శ్రీనివాసులు , డీఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## సెట్కూరు సిఈఓ డాక్టర్ కె వేణుగోపాల్




కర్నూలు నంది పత్రిక....విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సెట్కూరు సిఈఓ డాక్టర్ కె వేణుగోపాల్ పిలుపు నిచ్చారు. బి.తాండ్రపాడు నందు గల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ యువత తమ అమూల్యమైన జీవితాలను మాదకద్రవ్యాల వినియోగం ద్వారా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు, శిక్షలు కఠినంగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ గారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగిస్తున్న వ్యక్తుల గురించిన సమాచారం తెలిసినప్పుడు నార్కోటిక్ హెల్ప్ లైన్ నెంబర్ 1972 కు తెలియజేయాలన్నారు.

**కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు మాట్లాడుతూ .** మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది ,సెట్కూరు కార్యాలయ సిబ్బంది, ఈగల్ కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా పక్షాన ప్రశ్నిస్తే అక్రమ కేసు లా.. ఎవరు భయపడే పరిస్థితిలో లేరు.





## కాటసాని రాంభూపాల్ రెడ్డి. వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు.

నందికొట్కూరు జనవరి 22( నంది పత్రిక ) నందికొట్కూరు నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశాన్ని గురువారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు నియోజవర్గ ఇన్చార్జ్ డాక్టర్ సుదీర్ దార ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, వైసిపి పార్లమెంట్ పరిశీలకులు కల్ప లత రెడ్డి, నియోజవర్గ పరిశీలకులు బుడ్డా శేసిరెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దార మాట్లాడుతూ మాజీ సీఎం వైసీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణ కార్యక్రమాన్ని, సమగ్రంగా, పారదర్శకంగా పూర్తి చేయడానికి ఒక ప్రత్యేక డ్రైవ్ చేపట్టడానికి నిర్ణయించడం జరిగింది అన్నారు. నియోజవర్గంలో ప్రతి గ్రామ వాడు మండల స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాపక్షణ ప్రభుత్వంపై పోరాటం తప్పదన్నారు. అదేవిధంగా పార్టీ కోసం పనిచేసే సమర్థవైన వారికి సముచితమైన ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 19 నెలలైనా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం తీరుపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజల పక్షాన పోరాటం చేయడంలో తమ పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడే స్థితిలో లేరని హెచ్చరించారు. ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేస్తున్నట్లు , ఏ సందర్భంలోనూ వెనకాడబోమని ప్రభుత్వ దుర్మార్గ పాలను వ్యతిరేకిస్తుంటామని, మరోసారి రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ జెడ్పిటిసిలు,ఎంపిటిసిలు, సర్పంచులు , వైఎస్ఆర్సిపి నాయకులు పట్టణ అధ్యక్షులు మనసూర్ అహమ్మద్, రాష్ట్ర మైనార్టీ నాయకులు అబ్దుల్ జబ్బర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పుల్యాల నాగిరెడ్డి, కౌన్సిలర్స్ షేక్ నాయబ్, అబ్దుల్ రాహుఫ్, నాయకులు బద్దుల శ్రీకాంత్, శాతనకోట సర్పంచ్ జనార్దన్ గౌడ్, ఎస్సీ సేల్ నియోజకవర్గ అధ్యక్షులు మార్కెట్ రాజు, పట్టణ అధ్యక్షులు చరణ్ తేజ, వైసీపీ యువ నాయకులు లడ్డు, రైతు సంఘం నాయకులు బాబు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.



# 37 వ రహదారి భద్రత మాసోత్సవాలు




కర్నూలు నంది పత్రిక..... 37 వ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా,రోడ్ భద్రత ప్రచారంలో భాగంగా ,ప్రమాదాల కారణాలు, నివారణ,మోటార్ వాహనాల చట్టాలు,నియమ నిబంధనలు, 2019,2023 నందు వచ్చిన క్రొత్త నియమ నిబంధనలు గురించి,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడము జరిగింది,2 వ బెటాలియన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక పోలీసు, ఎస్ ఏ పి క్యాంప్ నందు కొత్తగా పోలీస్ శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్స్ మరియు బెటాలియన్ సిబ్బంది మరియు జిల్లా పోలీస్ శిక్షణ సిబ్బంది మొత్తము 800 మందికి, కర్నూలు జిల్లా ఉపరవణ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాలతో, 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపిక ఎం, పాటిల్ ఐపిఎస్ ఆధ్వర్యంలో అడిషనల్ కమాండెంట్ వి నాగేందర్ రావు, డి వెంకట రమణ అసిస్టెంట్ కమాండెంట్, ఏసీలు, ఆర్ఐలు, మరియు ఆర్ఎస్ఐలు కర్నూలు ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎస్ మన్సూర్ఉద్దీన్ మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు ఆర్.వి మధుసూదన్, కె రవీంద్ర కుమార్ , ఎస్ నాగరాజ నాయక్, ఎంవి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు ఎన్ గణేష్ బాబు. వి బాబు కిషోర్ ఏపీ ఎస్పీ 2వ బెటాలియన్ అధికారులు, సిబ్బంది మరియు, డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఆలమూరు గ్రామంలో పూజలందుకున్న ఉత్సవ మూర్తులు.



రుద్రవరం ప్రతినిధి జనవరి 22 (నంది పత్రిక): మండలంలోని ఆలమూరు గ్రామంలో ఉత్సవ మూర్తులకు ఘనంగా పూజలు నిర్వహించారు. అహోబిలం జ్వాలా వరద లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాల భాగంగా ఆళ్లగడ్డ మండలం యాదవాడ గ్రామం నుంచి ఉత్సవ పల్లకి గ్రామ సమీపంలోకి రాగానే గ్రామస్తులు సాంప్రదాయ ప్రకారము మంగళ వాయిద్యాలతో గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన తెలుపులపై కొలువైన లక్ష్మీ నరసింహ స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పార్వేట ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమాలు వైసిపి నాయకులు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్, మాజీ సర్పంచ్ జయరాముడు, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# స్టాక్ మార్కెట్లకు రిలీఫ్... మూడు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది!

వరుసగా మూడు రోజుల నష్టాలకు గురువారం బ్రేక్ పడింది. దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, తగ్గుముఖం పట్టిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 397.74 పాయింట్లు పెరిగి 82,307.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 132.4 పాయింట్లు లాభపడి 25,289.9 వద్ద ముగిసింది.

# నేడే నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహణ

## ఎంపీటీసీ కల్వకురి రమణ



పోరుమామిళ్ల జనవరి 22 (నంది పత్రిక ):నేటి యువనాయకుడు, రాష్ట్ర రాజకీయాల్లో విశేష గుర్తింపు సాధిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఎంపీటీసీ కల్వకురి రమణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు నిర్వహించే జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమంతో పాటు మధ్యాహ్న విందు (సహపంక్తి భోజనం) ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, నాయకులు కార్యకర్తల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. నారా లోకేష్ యువతకు ఆదర్శంగా నిలుస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. యువతకు ఉపాధి, విద్య, సంక్షేమం వంటి అంశాల్లో లోకేష్ గారి ఆలోచనలు భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. ఈ జన్మదిన కార్యక్రమాన్ని అద్భుతంగా విజయవంతం చేయడానికి తెలుగు తమ్ముళ్లు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కల్వకురి రమణ పిలుపునిచ్చారు. పార్టీ పట్ల నిబద్ధతను చాటేలా, శాంతియుతంగా, సంతోషంగా వేడుకలను నిర్వహించాలని కోరారు. లోకేష్ గారి జన్మదినం సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, రాజకీయంగా మరిన్ని విజయాలు కలగాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆకాంక్షించాయి.

# అన్నిదానంలకన్నాఅన్న దానం గొప్పది

## హాని వర్షారెడ్డి

కర్నూలు నంది పత్రిక...... గురువారం పూరీ గుడిసెలో ఉన్న నిరుపేదలకు చిన్నపిల్లలకు మా వంతు సహాయంగా హని ఫౌండేషన్ తరపున అన్నదానం చేయడం జరిగింది. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు ముందుండాలని చైర్మన్ హని వర్ష రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో మహేష్,, రాజు, సూరి, కళ్యాణి ,తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతికతతో నేరాల నియంత్రణ...

# కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





**నేర నియంత్రణకు కఠినంగా వ్యవహరించాలి.**

**మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలి.**

**డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి.**

**జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం .**

**కర్నూలు నంది పత్రిక.......** నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరస్థుల ను గుర్తించేందుకు సాంకేతికతను వినియోగించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్షించారు. వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు అందించారు. మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ రెండు గ్రామాలలో పర్యటించాలన్నారు. సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.సచివాలయ గ్రామ, వార్డు మహిళా పోలీసులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు.పోలీసుశాఖ గౌరవం పెంచేలా గట్టిగా పని చేయాలన్నారు.

**దొంగతనాలు, ప్రాపర్టీ కేసులు చేధించి , రికవరీలు పెంచాలన్నారు.** కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయాలన్నారు.కేసుల దర్యాప్తులలో నాట్ గ్రిడ్ సాంకేతికతను వినియోగించాలన్నారు.పోక్సో కేసులలో ఖచ్చితంగా 60 రోజులలోపు ఛార్జ్ షీట్ వేయాలన్నారు .పోక్సో కేసులలో ఛార్జ్ షీట్ లు వేయకుండా అలసత్వం వహిస్తే ఛార్జ్ మెమోలు జారీ చేస్తామన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.మిస్సింగ్ కేసులు, చీటింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల కేసులు, ఎస్సీ , ఎస్టీ కేసులు, ప్రాపర్టీ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ బాగా చేయాలన్నారు.



కేసులను చేధించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయించాలన్నారు.గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , దుర్గా ప్రసాద్, హేమలత, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా భూ రీ సర్వే

**విసి వివరాలు వెల్లడించిన తహసిల్దార్ ఐ.విజయశ్రీ.**



**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీలో జరుగుతున్న భూ రిసర్వే నిష్పక్షపాతంగా తప్పుల తడకకు తావు లేకుండా నిర్వహించాలని తహసిల్దార్ ఐ.విజయశ్రీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం రీ సర్వే మరియు ఇతర రెవెన్యూ వివరాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని తాహసిల్దార్ పేర్కొన్నారు. ప్రస్తుతం శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో భూ రిసర్వే జరుగుతున్నదని హక్కుదారులు డాక్యుమెంట్లు తీసుకొని తమ పొలాల వద్ద ఉండి నాలుగు హద్దులు చూపించుకోవాలని తెలియజేశారు. గ్రామంలోని ప్రతి రైతుకు భూ సర్వే నోటీసులు అందజేస్తామన్నారు. నోటీసులు తీసుకొని డాక్యుమెంట్లు తీసుకొని ఎటువంటి ప్రలోభాలు ఒత్తిడిలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా భూ రిసర్వేకు రైతులు సహకరించాలని తహసిల్దార్ విజయశ్రీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర కుమార్, సర్వేయర్ చిన్న మల్లయ్య, విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

# హలో యువత 'చలో విజయవాడ'

## నిరుద్యోగ రణభేరి ని జయప్రదం చేయండి...

**ఏఐవైఎఫ్ పిలుపు..**




**కర్నూలు నంది పత్రిక....** జనవరి 30న నిర్వహించనున్న "చలో విజయవాడ నిరుద్యోగ రణభేరి" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈరోజు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సి ఆర్ భవన్ లో నిరుద్యోగ రణభేరి కి సంబంధించి గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత తీవ్ర నిరాశ, అసంతృప్తిలో కూరుకుపోయిందని పేర్కొంటూ ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వాన్ని విమర్శించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం జాబ్ గ్యారంటీ బాబు సూరిటీ అని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిన చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 'కూటమి' ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం, నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడం, నోటిఫికేషన్ల విడుదలలో నిర్లక్ష్యం వహించడం వల్ల లక్షలాది మంది యువత ఏళ్ల తరబడి ఎదురుచూపుల్లోనే మగ్గిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు నిరసనగా నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం జనవరి 30న విజయవాడలో "నిరుద్యోగ రణభేరి చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిషన్న లు మాట్లాడుతూ తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని,ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలిని, ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలి, ఔట్‌సోర్సింగ్‌కాంట్రాక్ట్ విధానాలను రద్దు చేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చలో విజయవాడ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు, యువతి యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు "కొలువులోకై కొట్లాడుదాం రండి!" అని నినాదం చేస్తూ జనవరి 30న విజయవాడకు కర్నూలు నగరం నుండి భారీగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, అఖిల్, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 22 నంది పత్రిక** గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణ ఏర్పాట్లు, కలెక్టరేట్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసే స్టాల్స్, శాఖల వారీగా శఖటాల ప్రదర్శన తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఛాంబర్ నుండి గురువారం వివిధ శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయాలన్నారు. వేదికను సుందరంగా అలంకరించాలని, సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ విధిగా పాటించాలని, విఐపిలకు ఆహ్వాన పత్రాలను ముందుగా అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులతో జాతీయ సమైక్యత చాటి చెప్పే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా ప్రగతిని ప్రతిబింబించే విధంగా ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల నిర్వహణ సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకలు జరిగే ప్రాంతమంతా పారిశుధ్యం సక్రమంగా ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. వచ్చిన వారందరికీ మంచినీటి సదుపాయం, విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఉదయం కలెక్టరేట్ పెరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణ అనంతరం సాయంత్రం 4.30 గంటల నుండి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కలెక్టరేట్ పెరేడ్ మైదానంలో జరిగే కార్యక్రమం, జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమాలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. రెండు చోట్ల కార్యక్రమాలు ఉన్నందున ఎక్కడ ఎటువంటి జాప్యం లేకుండా ఒక ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షించాలన్నారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, డిపిఓ ఎం.రామనాథరెడ్డి గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి జి.పిచ్చయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# భీమవరం వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 22 నంది పత్రిక** భీమవరం పురపాలక సంఘ పరిధిలోని తాడేరు రోడ్డులో ఉన్న భీమవరం వృద్ధుల ఆశ్రమాన్ని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో జాయింట్ కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, భోజనం, వసతి సౌకర్యాలు గురించి వివరాలు అడిగి తెలుసుకొని వృద్ధులకు దానిమ్మకాయలు, కమలాలు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. వృద్ధులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్యం, భద్రత తదితర ఏర్పాట్ల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో 50 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారని వారిలో 35 మందికి వృద్ధాప్య పింఛన్లు అందుతున్నాయని, 15 మందికి ఆధార్ కార్డు లేకపోవడం వల్ల రావడం లేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఆధార్ కార్డు లేని వారందరికీ ఆధార్ సీడింగ్ పూర్తి చేసి సత్వరమే వారికి ఆధార్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్, విఆర్ఓలను ఆదేశించారు. అదేవిధంగా వృద్ధులకు వైద్య సేవలు అందించేందుకు 104 వాహనం వారంలో రెండుసార్లు వృద్ధాశ్రమానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధాశ్రమంలో 365 రోజులు వృద్ధులకు నాణ్యమైన పోషకాహారం, పండ్లు అందిస్తూ వారిని ఆదరిస్తున్న నిర్వాహకులను జాయింట్ కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి 50 వేల రూపాయలు విలువచేసే వాషింగ్ మిషన్ ను వృద్ధుల ఆశ్రమానికి బహుకరించారు. ఈ సందర్భంలో డిప్యూటీ తహసిల్దార్ సురేష్, మోహన్ రావు, రవికుమార్, రాజు, తదితరులు ఉన్నారు.

# ఉద్యానవన పంటలలో సాంకేతికతను అందిపుచ్చుకుని రైతులు లాభాలను గడించాలి



**జిల్లాలో అభ్యుదయ రైతులు హైడ్రోపోనిక్ యూనిట్స్ ఏర్పాటుకు ముందుకు రావాలి..**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 22 నంది పత్రిక** తణుకు మండలం యర్రాయి చెరువు ప్రాంతంలో యువ రైతు రెండు ఎకరాల విస్తీర్ణంలో కూరగాయలు పండించేందుకు రూ.1.40 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన హైడ్రోపోనిక్ యూనిట్ ను గురువారం జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి సందర్శించి రైతు ఏర్పాటు చేసిన యూనిట్, సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగుకు మన జిల్లాలో యువరైతు చిట్టూరి వెంకట్ హైడ్రోపోనిక్ యూనిట్ ను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ యూనిట్ లో ప్రస్తుతం ఒక ఎకరాలో ఇంగ్లీష్ కుకుంబర్, ఒక ఎకరంలో క్యాప్సికం సాగు చేస్తున్నారని, తక్కువ సమయంలో అధిక దిగుబడితోపాటు, నీటి ఆదా, పురుగు మందులు వాడకుండా అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. ఈ పంటలకు కాస్మోపాలిటన్ పట్టణాల్లో మంచి గిరాకీ ఉందని తెలిపారు. మట్టిని వినియోగించకుండా న్యూట్రియెంట్ మీడియం కోకో పిట్ వినియోగించి సాగు చేయడం ఈ హైడ్రోపోనిక్ యూనిట్ యొక్క ప్రత్యేకత అన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటల రైతులను ప్రోత్సహించేందుకు తణుకులో ఏర్పాటుచేసిన హైడ్రోపోనిక్ యూనిట్ ను ఉద్యానవన రైతులను తీసుకువెళ్లి చూపించాలని జిల్లా ఉద్యానవన అధికారికి సూచించారు. తద్వారా హైడ్రోపోనిక్ యూనిట్లు ఏర్పాటుకు రైతులకు అవగాహనతో పాటు, ఏర్పాటుకు ముందుకు వస్తారని అన్నారు. వరదలు, తుఫాన్లు కారణంగా ఉద్యానవన రైతులు పంటలు నష్టపోకుండా ఈ విధానంలో సాగు ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.హరి ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ అధికారి ప్రియదర్శని, విహెచ్ఎ సోనియా, రైతు చిట్టూరి వెంకట్, కనకదుర్గ సునంద, తదితరులు ఉన్నారు. .





# జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి యువత ముందుకు రావాలి..



**తణుకు నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ ప్రవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ అభివృద్ధికి అవగాహన సమావేశం నిర్వహణ**

**జిల్లాలో ప్రభుత్వ భూములు కొరత కారణంగా ప్రభుత్వ సూచనలతో ప్రైవేటు భూములు కలిగిన యజమానులు ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు ముందుకు రావాలి**

**మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు పరిశ్రమల స్థాపనకు 45 శాతం సబ్సిడీకి అర్హులు**

**పారిశ్రామికవేత్తలు పరిశ్రమ స్థాపన వరకు అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుంది**

**జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది**

**తణుకు చీఫ్ బ్యూరో జనవరి 22, నంది పత్రిక** తణుకు మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరం నందు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ అమల్లో భాగంగా "ఎం ఎస్ ఎం ఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ డెవలప్మెంట్" సమావేశాన్ని స్థానిక శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రైతులు, రియల్ ఎస్టేట్ యజమానులు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రైవేట్ పారిశ్రామిక వాడల అభివృద్ధిపై అవగాహన పొంది, పలు ప్రశ్నలకు సమాధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందని, వ్యవసాయం, ఆక్వా రంగంలో ఉన్న అభివృద్ధి పారిశ్రామికంగా లేదన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ భూములు కొరత ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైవేటు ఇండస్ట్రీస్ పార్క్స్ పాలసీని అనుసరించి నేడు మీ అందరితో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువతకు పరిశ్రమ స్థాపన ఆలోచన ఉన్న ప్రోత్సాహం అవసరం అన్నారు. దీనిని అధిగమించడానికి ప్రైవేటు భూములు కలిగిన యాజమాన్యాలు ముందుకు వస్తే ప్రైవేటు పారిశ్రామిక వాడల అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు. తద్వారా యువత ఆలోచనలతో పరిశ్రమలను స్థాపించి జిల్లాను పారిశ్రామికంగా ప్రగతి పథంలో నడిపించవచ్చని తెలిపారు. మన జిల్లాలో ఆక్వా 1.33 లక్షల ఎకరాలు, వ్యవసాయం 2.25 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుంది అన్నారు. అన్ని విధాల ఆర్థికంగా బలంగా ఉన్న మన జిల్లా ఏజెన్సీ జిల్లా అయిన అల్లూరి సీతారామరాజు జిల్లాతో పోలిస్తే ప్రగతి రేటు, తలసరి ఆదాయం తక్కువగా ఉందన్నారు. దీనికి ప్రధాన కారణం పారిశ్రామిక అభివృద్ధి తక్కువగా ఉండటమే అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని, వేలకోట్ల పెట్టుబడులను పెట్టేందుకు ఒప్పందాలను కూడా చేసుకోవడం జరిగిందన్నారు. మన జిల్లాలో యువతకు పరిశ్రమలను స్థాపించే సత్తా ఉందని, పరిశ్రమల స్థాపనకు యువతను ప్రోత్సహించాలన్నారు. మన రాష్ట్రంలో శ్రీ సిటీ పేరిట 8 వేల ఎకరాలలో 250 పరిశ్రమలతో ప్రైవేటు పారిశ్రామిక వాడను అభివృద్ధి చేయడం జరిగిందని, ఈ పరిశ్రమలలో తిరుపతి, నెల్లూరు, తమిళనాడుకు చెందిన వేలాదిమంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. మన జిల్లాలో కూడా 1947 ప్రాంతంలోనే ఆంధ్ర షుగర్స్ ను స్థాపించి పారిశ్రామికంగా ప్రోత్సహించడం మీ అందరికీ తెలిసిందే అన్నారు. ప్రైవేటు భూములతో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 45 శాతం సబ్సిడీని అందించడం జరుగుతుందన్నారు. అలాగే ల్యాండ్ కన్వర్షన్ చార్జెస్, లేఅవుట్ అప్రూవల్, స్టాంపు డ్యూటీ నూరు శాతం మినహాయింపు ఉంటుందని ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తున్నదని, పారిశ్రామికవేత్తలకు ఇబ్బంది లేకుండా పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నామని, ఇకముందు కూడా ఇదే వరవడి కొనసాగుతుందన్నారు. తణుకు నియోజకవర్గం శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందు ఉంచేందుకు జిల్లా కలెక్టర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వారి సహకారంతో తణుకు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపేందుకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీ అందరూ సహకారంతో జిల్లాలోనే మొట్టమొదటి ప్రైవేటు పారిశ్రామిక వాడను మన నియోజకవర్గంలో స్థాపిస్తానని మీ అందరి తరపున మాటిస్తున్నానని సభాముఖంగా ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏడు సెక్టార్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కోట్లాది రూపాయల పెట్టుబడితో 16 లక్షల ఉద్యోగాలు కల్పనకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పారిశ్రామిక ప్రగతితో యువతకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ప్రైవేటు పారిశ్రామిక వాడ స్థాపనతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అవగాహన సదస్సులో కొంతమంది ప్రైవేటు భూమి యజమానులు మాట్లాడుతూ చదువుకున్న వారికే సబ్సిడీ ఉంటుందా, రోడ్లు వెడల్పు ఎంత ఉండాలి, మొత్తం భూముల్లో ఎంత భూమి రోడ్లు, గ్రీనరీ, పార్కింగ్కు కు వదలాలి, సబ్సిడీ ఎంత ఇస్తారు, పరిశ్రమల స్థాపనకు ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తారు, తదితర ప్రశ్నలను అడిగి సమాధానాలను తెలుసుకున్నారు. తొలుత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్మికులకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదగా చీరలు, దుప్పట్లు, ప్యాంటు, షర్టు బిట్స్, టవల్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఖతీబ్ కౌసల్ భానో, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, తహసిల్దార్ అశోక్ వర్మ, ప్రైవేటు భూముల యజమానులు, ఔత్సాహిక వేత్తలు, తదితరులు పాల్గొన్నారు



## పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అందరూ సహకరించాలి.

**167- తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్.మౌర్య.**



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 22 నంది పత్రిక** నియోజకవర్గ పరిధిలో పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. 2025 జాబితా లోని ఓటర్లను 2002 ఓటర్ల జాబితా లోని ఓటర్లతో మ్యాపింగ్ ప్రక్రియ చేయు నిమిత్తం అందరూ బూత్ లెవెల్ అధికారులు, సూపెర్వైసర్స్,గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి మ్యాపింగ్ శాతాన్ని పెంచాలని తెల్పినారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎన్నికల ఉప తహసీల్దార్ సుధాకర్ నాయక్ & వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హోంమంత్రి అనితను కలిసిన కానిస్టేబుల్ జయశాంతి.

**జయశాంతి కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి.**

**మంత్రిని కలవడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన జయశాంతి.**





**విజయవాడ, చీఫ్ బ్యూరో జనవరి 22 నంది పత్రిక** కానిస్టేబుల్ జయశాంతి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితను గురువారం ఉదయం విజయవాడలో కలిశారు. ఆమెతో కలిసి మంత్రి అనిత అల్పాహారం చేశారు. రంగంపేటకు చెందిన జయశాంతి ఇటీవల విధి నిర్వహణలో లేకపోయినా బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్ ను చక్కదిద్దారు. విషయం తెలుసుకున్న మంత్రి అనిత రెండ్రోజుల క్రితం ఆమెకు ఫోన్ చేసి అభినందించారు. ఆ సంభాషణలో మంత్రిని కలవాలనుందని జయశాంతి కోరారు. ఈ నేపథ్యంలోనే కానిస్టేబుల్ ను పిలిపించుకొని వారితో కలిసి అనిత అల్పాహారం చేశారు. ఆమె కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.జయశాంతి పిల్లలతో మంత్రి సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత కానిస్టేబుల్ జయశాంతి కుటుంబ సభ్యులను సత్కరించారు. మంత్రిని కలవడం పట్ల జయశాంతి ఆనందం వ్యక్తం చేశారు.



## కౌలు రైతులను పిఎసిఎస్ లో మెంబర్లు గా చేర్చుకుని పంట రుణాలను అందజేయాలి..







**రైతులు యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలి..**

**జిల్లాలో యూరియా కొరత లేదు, రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలి**

**తణుకు చీఫ్ బ్యూరో: జనవరి 22, నంది పత్రిక** తణుకు మండలం వేల్పూరు గ్రామం ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులకు డివిడెండ్, వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సహకార సంఘాలు ఎరువులు అమ్మకాలు, పాల సేకరణ, గోల్డ్ లాకర్స్, పంట రుణాలు తదితర సేవలను రైతులకు అందిస్తూ ఆర్థికంగా బలపడడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. ఇక్కడ ఉన్న రైతు మెంబర్స్ అందరికీ కూడా డివిడెండ్ రూపంలో 668 మంది రైతులకు ఇంచుమించు 14 లక్షల రూపాయలు, 23, 24 సంవత్సరాల సంబంధించి వెయ్యి మంది రైతులకు మూడు సార్లు వడ్డీ రాయితీ 18 లక్షల 51 వేల రూపాయలు అందించే కార్యక్రమానికి హాజరవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. మన ముఖ్యమంత్రి రైతులకు ప్రభుత్వం అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ నుంచి అన్ని రకాలుగా సహాయం చేయాలి అని చెప్తారు. అలాగే కొత్తగా వచ్చే అధునిక టెక్నాలజీ అన్ని అందివ్వాలి చెప్పడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మన జిల్లాకి 43 డ్రోన్లు సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు. మారుతున్న కాలంలో కూలీల లభ్యత సరిగ్గా లేక రైతులకు ఇన్పుట్ ఖర్చు ఎక్కువ అవుతున్న సందర్భంలో ఈ డ్రోన్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వారికి ఆదాయం వనరుగా ఉంటూ రైతులకు సహకారంగా ఉండటానికి ఉపయోగిస్తారన్నారు. యూరియా మన జిల్లాకి ఎంత అవసరం ఉంది అంటే అంత మనకి పంపించడం జరుగుతోందని, రైతులు ఎవరు కూడా రాబోయే పంటకు ఎవరు స్టాక్ చేసుకోవద్దని తెలిపారు. ఎంత అవసరమైతే అంతే రైతులు తీసుకోవాలి, ఎప్పుడు అవసరమైతే అప్పుడు మీకు కావాల్సిన అంత యూరియా అందివ్వడానికి ప్రభుత్వము, జిల్లా యంత్రాంగం, ఎమ్మెల్యే అంతా కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. మన జిల్లా దేశవ్యాప్తంగానే ఎక్కువ యూరియా వినియోగించే జిల్లాల్లో ప్రముఖంగా కనబడుతోందని, దయచేసి అందరు యూరియా వాడకాన్ని తగ్గించుకోవలసిందిగా ముఖ్యమంత్రి కూడా పదే పదే చెప్తూ ఉంటారన్నారు. యూరియా ఎక్కువ వినియోగం వల్ల మన ఆహారంలో, మన తాగునీటిలో, గాల్లో కలిసి పెద్దలకి, పిల్లలకి కూడా ఆరోగ్యానికి హానికరం కావడం మన కళ్ళతో మనం చూస్తున్నాం అన్నారు. డిపార్ట్మెంట్ ఇచ్చే సూచనలు పాటిస్తూ యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని కోరారు. వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు కూడా పిఎసిఎస్ ల్లో మెంబర్స్ చేసుకోవాలని, ఇంతకుముందే ఈ సొసైటీలో కౌలు రైతులను సభ్యులుగా చేర్చుకొని 30 మందికి రుణాలను ఇవ్వడం సంతోషించదగిన విషయం అన్నారు. ఇదేవిధంగా జిల్లా వ్యాప్తంగా కౌలు రైతులను సభ్యులుగా చేర్చుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు కూడా లోన్స్ ఇవ్వడానికి డిపార్ట్మెంట్, సొసైటీసు, ప్రజాప్రతినిధులు అందరూ కూడా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ 2014 - 19 వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు ప్రతి రైతుకు కూడా సబ్సిడీ మీద తార్పాలిన్ లను అందించడం జరిగిందన్నారు. రైతులకు మరల టార్పాలిన్ లను అందించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. అలాగే ఇక్కడ ధాన్యం సేకరణకు సంబంధించి 2014 నుంచి ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి కమీషన్స్ సొసైటీకి రావాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. ఎంత వస్తే అంత ప్రతి రైతుకు టార్పాలిన్ లు సబ్సిడీ మీద ఇవ్వాలని కోరారు. మన జిల్లాలో మొట్టమొదటిసారిగా కలెక్టర్ ఆదేశాలతో కౌలు రైతులకు కూడా సొసైటీల ద్వారా రుణ సదుపాయం కల్పించే విధంగా కూడా ముందుకు వెళు తున్నామన్నారు. నేను నియోజకవర్గానికి శాసనసభ్యులు అయినా, వేల్పూరు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతులను అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ వారిని ఆర్థికంగా ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. ఎన్నడూ లేని విధంగా ధాన్యం డబ్బులను 24 గంటల లోపు గానే జమ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు డబ్బులు చెల్లించకుండా పెద్ద ఎత్తున బకాయిలను పెట్టిందన్నారు. యూరియాకి ఇబ్బంది లేదని, కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని హితవు పలికారు. అనంతరం పిఎసిఎస్ లో నెంబర్లుగా ఉన్న రైతులకు డివిడెండ్ కింద రూ.13,83,954/- లు, మూడు శాతం వడ్డీ రాయితీ కింద రూ.18,51,490/- లు నమూనా చెక్కులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ది వేల్పూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్లో ఉన్న యూరియా, డీఏపీ నిలువలను పరిశీలించి, ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి సంకు మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు పెనుమర్తి మోహన్, ఏఎంసీ చైర్మన్ కొండేటి శివ, గ్రామ సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, మాజీ ఏఎంసి, పిఎసిఎస్ అధ్యక్షులు, స్థానిక కూటమి నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## పట్టాదారు పాసు పుస్తకాలు వెరిఫికేషన్ వేగవంతం చేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 22 నంది పత్రిక** పట్టాదారు పాస్ పుస్తకాల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం భీమవరం మండలం యనమదుర్రు గ్రామాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో రెవిన్యూ అధికారులు, రైతులతో కలిసి మాట్లాడారు. మండలంలో రీ సర్వే పూర్తి అయిన యనమదుర్రు గ్రామంలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతులకు రాజముద్రతో కొత్త పట్టాదారుపాసు పుస్తకములను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సంబంధిత అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతుల వద్ద ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను పరిశీలించి, ఈ కేవైసీ వివరాలు సరిగ్గా నమోదైనది, లేనిది అడిగి తెలుసుకున్నారు. రికార్డులు ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాల్లో రైతులకు సంబంధించిన పేర్లు, ఆధార్, ఖాతా పూర్తి సమాచారం కచ్చితంగ ఉన్నవా లేవా సరి చూసుకోవాలని అన్నారు. తప్పులు ఏమైనా ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి సరి చేయించుకోవాలని సూచించారు.రైతుల భూమి వివరాలు, ఆధార్ లింకేజీ, ఖాతా సమాచారం తదితర అంశాల్లో ఎలాంటి తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెరిఫికేషన్ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జాయింట్ కలెక్టర్ నేరుగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు సకాలంలో రైతులకు అందాలంటే పట్టాదారు పాస్ పుస్తకాల సమాచారం ఖచ్చితంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వం భూ హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంలో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, వీఆర్వో నాగరాజు, గ్రామ సర్పంచ్ బూరాబత్తుల రామమూర్తి, రైతులు పెచ్చెట్టి నాగేశ్వరరావు, మేకల బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్కు నోటీసులిచ్చారు. సీఆర్పీసీ 160 కింద నందినగర్లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్కు ఇచ్చారు. బొగ్గు స్కామ్పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# ప్రజా ఆదరణ లో స్థిర స్థాయిగా నిలిచిపోయిన నంది పత్రిక





### కల్లూరు తాసిల్దార్ ఆంజనేయులు, కర్నూల్ రూలర్ తాసిల్దార్ రమేష్ బాబు కర్నూల్ అర్బన్ తాసిల్దార్ రవికుమార్



**కర్నూలు నంది పత్రిక....** ప్రజా ఆదరణలో నంది పత్రిక శీరస్థాయిగా నిలిచిపోయిందని కర్నూల్ ఆర్డిఓ తాసిల్దార్ లు అన్నారు. నంది పత్రిక దినదిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. నంది పత్రికలో ఎప్పటికప్పుడు న్యూస్ ప్రజలలోని సమస్యలను బయటకు తీసి వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసే విధంగా చేస్తుందని వారు అన్నారు. నంది పత్రిక దినదిన అభివృద్ధి చెందాలని వారు మనస్ఫూర్తిగా తెలియజేశారు. అనంతరం నూతన క్యాలెండర్లు వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యూరో ఇన్చార్జి మధు , జనసేన పార్టీ నాయకుడు దుర్గం బాలాజీ శర్మ, నందనపల్లి, వివి నాయుడు, తాసిల్దార్లు ఆంజనేయులు రమేష్ బాబు ,రవికుమార్ , గూడూరు తాసిల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు...



### జనవరి 27 వ తేదీ నుండి ఒకేషనల్ ప్రాక్టికల్స్ పరీక్షలు.
### ఒకేషనల్ ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలకు 2,618 మంది విద్యార్థులు..
### జనరల్ సైన్స్ ప్రాక్టికల్ పరీక్షలకు 9,844 మంది విద్యార్థులు..

**నంద్యాల బ్యూరో, జనవరి22(నంది పత్రిక):-** ఇంటర్మీడియట్ జనరల్ వొకేషనల్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రాంభం కానున్నాయి. ఈ నెల 27 వ తేదీ నుండి వొకేషనల్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 1 వ తేదీ నుండి ఇంటర్మీడియట్ జనరల్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబందించిన అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు ఇంటర్మీడియట్ అధికారులు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా జనవరి 27 వ తేదీ నుండి జరుగనున్న ఒకేషనల్ ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలకు 2,618 మంది విద్యార్థులు హాజరు కానుండగా ఒకేషనల్ ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు 23 పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.అందులో ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలు 9,గిరిజన సంక్షేమం 2,కేజీబీవీ 1,ప్రయివేట్ 11 కాలేజీలను కేటాయించారు.అలాగే ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరుగనున్నఇంటర్ జనరల్ పబ్లిక్ ప్రాక్టికల్స్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ఏయిడెడ్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, ప్రయివేట్ జూనియర్ కళాశాలల నుండి 9,844 మంది విద్యార్థులు హాజరు కానుండగా పరీక్షల నిర్వహణకు 73 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో ప్రభుత్వ కళాశాలు 20, మోడల్ స్కూల్స్ 8, సోషల్ వెల్ఫేర్ 6,ట్రైబల్ వెల్ఫేర్ -2,బీసీ వెల్ఫేర్ - 3, ప్రయివేట్ 34 కళాశాలలను కేటాయించారు.ప్రాక్టికల్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు, జిల్లా కలెక్టర్ ఎస్పీ ల ఆధ్వర్యంలో ఇప్పటికే సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.

**పరీక్షల సిబ్బందికి ఓరియంటేషన్ కార్యక్రమం** ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలనిజిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. శంకర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు)లో, ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు-2026 నిర్వహణకు సంబంధించి సైన్స్ అధ్యాపకులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, వొకేషనల్ లెక్చరర్లు పరీక్షలకు నియమితమైన ఇతర సిబ్బందికి ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈసీ సభ్యులు సునీత, సుంకన్న, మద్దిలేటి స్వామి రామ కృష్ణయ్య, జిల్లా స్ట్రాంగ్ రూము ఇన్ చార్జి పి.వి. రామన్, సుబ్రహ్మణ్యం, శ్రీ శ్రీనివాస రెడ్డి, కొండా రెడ్డి, వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి , ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని మౌలిక వసతులు సమకూర్చి, పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిబంధనల ప్రకారం నిర్వహించాలని సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్లు మరియు సైన్స్ అధ్యాపకులకు సూచనలు ఇచ్చారు.



## పశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత..
### డాక్టర్ ఎం రామాంజనేయ నాయక్



**జూపాడుబంగ్లా జనవరి: 23: (నంది పత్రిక)** పశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డాక్టర్ రామాంజనేయ నాయక్ తెలిపారు. తాటిపాడు, భాస్కరపురం లో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమపై ఆధారపడి జీవించే రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పశుపోషణ ఖర్చులు తగ్గింపు. వ్యాధి నియంత్రణ లక్ష్యముగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. సిబ్బంది ప్రతిరోజూ ఒక గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. పశువుల భీమకు సంబంధించి మూడు సంవత్సరాల గాను 19 20 రూపాయలు బీమతో రైతు కేవలం రూ 288 చెల్లిస్తే సరిపోతుంది న్నారు. రైతులకు పలు సూచనలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి శ్రావణ్ కుమార్, వి ఏఎస్, వీ డి, పారుమంచాల సిబ్బంది పాల్గొన్నారు.

## గోవింద పల్లె ప్రధానోపాధ్యాయునికి సోకాస్ నోటీసు



**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వెంకట రామునికి జిల్లా విద్యాశాఖ అధికారి సో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి తెలియజేశారు పదవ తరగతి విద్యార్థుల యొక్క స్టడీ అవర్స్ పట్ల 100 రోజుల ప్రణాళిక పట్ల నిర్లక్ష్యంగా వహించినందుకు మరియు పదవ తరగతి విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉన్నందుకు శోకజ్ నోటీస్ జారీ చేసినట్టు తెలిపారు ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు కేటాయించినటువంటి 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి 100% ఉత్తీర్ణతకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో మజ్దూర్ యూనియన్ కార్మికుల రిలే దీక్షలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 22 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మికులు ఒక రోజు రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ సిసిఎస్ గెలుగేట్ కె గంగాధర్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ. తిరుపతి డిప్టీవో మరియు కడప డి పి టి ఓ ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవోలకు వ్యతిరేకంగా ఉద్యోగస్తులపై సస్పెండ్ చేయడం వారిని మానసికంగా వేధించడం జరిగిందని వారి చర్యలకు నిరసనగా గతంలో ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమము సమావేశములు పెట్టి ధర్నాలు చేశామని వారి వైఖరి మారనందున ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని. 1/19 సర్క్యులర్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జోన్ పరిధిలోని మొత్తం 54 డిపోలలో నేడు ఇలాగే నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. ఈ రిలే దీక్షలలో డిపో డ్రైవర్లు, కండక్టర్లు రమేష్, ఏం. రోశయ్య, జాయింట్ సెక్రెటరీ ఎంఎం భాష ,ప్రచార కార్యదర్శి ఎంవి రాజా,కార్తీక్ ,నరసింహుడు, వై. మాధవుడు,వై.డి. సాయికుమార్ ఎన్ వి సుబ్బన్న టిపి మద్దిలేటి, శిఖామణి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమద నందీశ్వరస్వామి దేవస్థానంకు 50000 రూపాయలు విరాళం
### మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి చేతుల మీదుగా అందజేత



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 22 ( నంది పత్రిక )** నంద్యాల నవనందులలో మొదటి క్షేత్రము అయిన శ్రీ కేదారేశ్వరి దేవి సమేత ప్రమద నందీశ్వరస్వామి దేవస్థానం లో జరుగుతున్న అభివృద్ధి పనులకు గాను ఈరోజు మంత్రి ఫారుక్ సమక్షంలో మాజీ కౌన్సిలర్ స్వర్గీయ చింతల సుబ్బరాయుడు జ్ఞాపకార్థం వారి కుమారుడు చింతల నాగ కుమార్ 50000 రూపాయలు దేవస్థానం చైర్మన్ బాబుకు అందజేయడం జరిగింది. దేవస్థానంలో షెడ్డు నిర్మాణం నకు దాదాపు 12 లక్షల రూపాయలకు పైగా ఖర్చు అవుతుంది. శివరాత్రి పండుగ సమయానికి అన్నదాన ప్రాంగణంలో ఉన్న ఐదు గదులు పూర్తయి భక్తులకు అందుబాటులోకి వస్తాయని దేవస్థానం చైర్మన్ చలం బాబు తెలిపారు. భక్తులు దాతలు సహకరించాలని కోరారు

## సిరివెళ్ల మెట్ట వద్ద రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**శిరివెళ్ల :-(నంది పత్రిక)** సిరివెళ్ల మెట్ట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం ఆయన ప్రమాద స్థలాన్ని స్వయంగా సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన తీరును మంత్రి ఫరూక్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదం అత్యంత హృదయ విదారకమని, ప్రాణనష్టం జరగడం తనను ఎంతో కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు సాహసోపేతంగా వ్యవహరించిన బస్సు క్లీనర్‌ను ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్ మరియు లారీ క్లీనర్ కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.** గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించడమైనది అని. బాధితులకు ప్రభుత్వం తరఫున పూర్తి చికిత్స అందుతుందని భరోసా ఇచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి ఫరూక్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## మున్సిపాలిటీలలో పారిశుధ్యం మెరుగుపరచాలి
### అన్న క్యాంటీన్లను పటిష్టంగా నిర్వహించాలి
### జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను పూర్తిగా నివారించాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, జనవరి 22(నంది పత్రిక):** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయ్ ఆనంద్ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో పారిశుద్ధ్య, అన్న క్యాంటీన్ల నిర్వహణ, సంక్షేమ వసతి గృహాలు నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తదితర అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుద్ధ్య నిర్వహణలో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. మరియు అన్నయ్య క్యాంటీన్లను పటిష్టంగా నిర్వహించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం ప్రజలకు ఇచ్చేటట్లు చూడాలన్నారు. అన్నా క్యాంటీన్లలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటిస్తూ ఉండాలన్నారు.జిల్లాలో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా గంజాయి మాదగదరవ్యాలను పూర్తిగా నివారించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు సంబంధిత శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీ20 వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్.. భారత్‌లో ఆడేందుకు నిరాకరణ

టీ20 ప్రపంచకప్ 2026లో ఆడకూడదని బంగ్లాదేశ్ సంచలన నిర్ణయం తీసుకుంది. భారత్‌లో జరిగే మ్యాచ్‌లు ఆడేందుకు తమ జట్టు నిరాకరిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ (దీజదీ) స్పష్టం చేసింది. భద్రతాపరమైన ఆందోళనలు, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దీంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నీలోకి తీసుకుంటున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించింది. తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని బీసీబీ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించింది. జనవరి 21న జరిగిన బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించిన ఐసీసీ, భారత్‌లో భద్రతా సమస్యలు లేవని, షెడ్యూల్‌ను మార్చడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది.

## నంద్యాల 22వ వార్డు సమస్యల పై మంత్రి ఫరూక్ కి వినతి పత్రం అందజేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 22( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని 22వ వార్డు (రైతు నగరం) ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని గురువారం నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మరియు వార్డు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, రైతు నగరంలో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మరియు స్మశాన వాటికకు సంబంధించిన సమస్యలను మంత్రి ఫరూక్ గారి దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యల వల్ల స్థానికులు పడుతున్న ఇబ్బందులను, అలాగే స్మశాన వాటిక వద్ద కనీస సౌకర్యాల లేవని హరిబాబు గారు మంత్రి ఫరూక్ కి వివరించారు. ఈ మేరకు సమస్యల పరిష్కారం కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేశారు. వార్డు ప్రజల సమస్యలను విన్న మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా 22వ వార్డు సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబుతో పాటు రైతు నగరం వార్డు ప్రముఖులు, స్థానిక ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కానాల చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, జనవరి 22(నంది పత్రిక):- నంద్యాల మండలంలోని కానాల చెరువును జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుకు సంబంధించి ఉన్న నాలుగవ స్లూయిస్ ప్రాంతాన్ని సందర్శించి, కేసీ కెనాల్ కార్యనిర్వాహక ఇంజనీర్ నుండి సంబంధిత సాంకేతిక, పరిపాలనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కానాల చెరువు కింద మొత్తం మూడు స్లూయిసులు ఉండగా, ఈ చెరువు ద్వారా సుమారు 800 ఎకరాల ఆయకట్టు సాగునీటి లబ్ధి పొందుతోందని ఈఈ ప్రతాప్ కలెక్టర్ కు వివరించారు. గతంలో అనధికారికంగా నిర్మించబడిన నాలుగవ స్లూయిస్‌ను 2019 సంవత్సరంలో గౌరవ న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మూసివేయడం జరిగిందని తెలిపారు. మూసివేసిన నాలుగవ స్లూయిస్ పునరుద్ధరణకు సంబంధించి రైతుల నుండి వినతులు అందిన నేపథ్యంలో, ఈ అంశం పూర్తిగా న్యాయస్థాన పరిధిలో ఉన్నదని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ పరిశీలన నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులు, సాధ్యాసాధ్యాలపై సంబంధిత శాఖాధికారుల నుండి నివేదికలు కోరారు. న్యాయస్థానం ఉత్తర్వులకు లోబడి, చట్టపరమైన నిబంధనలను అనుసరించి తదుపరి చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కుప్పంలో రిలే నిరాహార దీక్షలు



చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) జనవరి 22 కుప్పం మండల పరిధిలోని కుప్పం ఆర్టీసీ బస్సు డిపో వద్ద డిపో అధ్యక్షులు జి మునెప్ప, కార్యదర్శి ఈ జయపాల్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్స్ వెంటనే చేపట్టాలని పేర్కొన్నారు. బస్సు డిపోలలో ఆల్కహాల్ చెక్ చేయుటకు వాడుతున్న బ్రీత్ అనలైజర్ మిషన్స్ వారంటీ గడువు ముగిసినప్పటికీ వాడుతున్నారని, వీటిని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శి చిట్టెమ్మ, డిపో అధ్యక్షులు మునెప్ప, డిపో కార్యదర్శి జయపాల్, డిపో కోశాధికారి నవీన్, డిపో కమిటీ సభ్యులు శరవణ, రమణ, పుష్ప రాజ్, దొర స్వామి, త్యాగరాజ్యన్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో సమస్యలు రాకూడదు

### పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

### జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



నంద్యాల బ్యూరో, జనవరి 22(నంది పత్రిక): రెవెన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి రెవెన్యూ క్లినిక్, పట్టాదారు పాస్ పుస్తకాలు, రీ సర్వే స్టేటస్, పిజిఆర్ఎస్ రీ ఓపెన్ అర్జీలు, జాయింట్ ఎల్పిఎమ్స్ తదితర అంశాలపై నంద్యాల డివిజన్ ఆర్డిఓ, తాసిల్దారులు, వీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అధికారులు సిబ్బంది భూ బాధితులను పదేపదే కార్యాలయాలు చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు భూ సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో రైతుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఆర్డీవో, తాసిల్దార్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కుల ధ్రువీకరణ పత్రాలు, వివిధ సమస్యలపై తాసిల్దార్ కార్యాలయానికి అందజేసిన అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన అర్జీలపై దృష్టి సారించి బాధితులకు నాణ్యమైన పరిష్కార నివేదిక అందజేసి అర్జీలను క్లోజ్ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు రెవిన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులకు కూలంకుషంగా వివరించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి, వీఆర్వోలు సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు..

## అన్నా క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, చీఫ్ బ్యూరో జనవరి 22 నంది పత్రిక: జిల్లాలోని అన్నా క్యాంటీన్ల నిర్వహణపై వినియోగదారుల నుండి సంతృప్తికరమైన స్పందనలు అందేలా.. ప్రత్యేక దృష్టి సారించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో.. పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించే అన్నా క్యాంటీన్ల నిర్వహణలో ఆహార నాణ్యత, శుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రజల నుండి అందుతున్న స్పందన ఈ స్థాయిలో ఉంది అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. అలాగే.. మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు, హెల్ప్‌లైన్‌లు (1091, 181) అమలు, యువతను మాదకద్రవ్యాల నుండి కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు, పోలీసు చర్యలు.. అలాగే నగరాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పురపాలక పారిశుధ్య సేవలు, సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు, సదుపాయాలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సమీక్షించారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు.. జిల్లాలోని అన్ని అన్నా క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ఆహార నాణ్యత, రుచి, పారిశుధ్యం తదితర అంశాలపై వినియోగదారులు 100% సంతృప్తి వ్యక్తం చెందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే.. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో భోజన, వసతి సదుపాయాలను, పరిశుద్యంను విధిగా నిర్వహించేలా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీల్లో పరిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే.. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సీజనల్




వ్యాధులపై దృష్టి, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సీపీవో హాజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి రాజ్యాలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ జూనికార్న్ సమ్మిట్ లో కే ఈ సీ విద్యార్థుల ప్రతిభ



చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక) జనవరి 22 కుప్పం మండలంలోని కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు ఎన్ ఉదయ్ కిరణ్, ఎస్ ఏలుమలై, టి ముఖేష్ కృష్ణ, ఎన్ మదన్ కుమార్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ గ్లోబల్ జూనికార్న్ సమ్మిట్ కార్యక్రమానికి దుబాయిలో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారని కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి సి నాగరాజ్ తెలిపారు. ఈ సదస్సులో స్టార్టప్ సెషన్లు, కీలక ప్రసంగాలు, ప్యానల్ చర్చలు, నెట్వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ బి.సి నాగరాజు, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సునీల్ రాజ్, కార్యదర్శి ఎన్ సాగర్ రాజ్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు పాల్గొన్నారు.

## రోడ్డు రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం అవినీతి వల్లే ప్రమాదాలు

### రోడ్ సేఫ్టీ మర్చి టోల్గేట్ వసూళ్లు

### మృతుల కుటుంబాలకు 50 లక్షలు ఇచ్చి క్షతగాత్రులను ఆదుకోవాలని డిమాండ్ చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు.




శిరివెళ్ల :-(నంది పత్రిక) సిరివెళ్ల మండల కేంద్రంలోని శిరివెళ్ల మిట్ట సమీపంలో గల 40వ జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటనా స్థలాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ సిరివెళ్ల మండల సిపిఐ కార్యదర్శి మధు సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.నారాయణ తదితరులు తదితరులు పరిశీలించారు. అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బస్సు ఓనరు ప్రొద్దుటూరు అయితే రిజిస్టర్ ఇతర రాష్ట్రాల్లో జరిగిందని రోడ్డు రవాణా శాఖ అధికారుల అవినీతి నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని రంగ నాయుడు గాటుగా ఆరోపించారు. రోడ్డు సేఫ్టీని మరిచి కేవలం వాహన తనిఖీలు చలానాలు వేస్తూ వాహనదారులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఫిట్నెస్ లేని వాహనాలను హద్దు అదుపు లేని వేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని అన్నారు. టోల్ ప్లాజాలలో టోల్గేట్ల రూపంలో కోట్ల రూపాయలు దండుకుంటున్న కాంట్రాక్టర్లు నేషనల్ హైవే అధికారులు రహదారి భద్రతను మరిచారని అన్నారు. అనంతరం 40 వ జాతీయ రహదారిపై జరిగిన సంఘటన స్థలాన్ని పూర్తిగా కాలిపోయిన ట్రావెల్ బస్సును కంటైనర్ను పరిశీలించారు. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా 36 మంది గాయపడ్డారని మృతుల కుటుంబాలకు 50 లక్షలు అందించి తక్షణమే ఆదుకోవాలని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి ఆర్థిక సహాయం ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని పలు హైవేలపై రాష్ట్ర రహదారులపై ప్రమాదాల నివారణకు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టకపోతే ప్రజా ఉద్యమాలకు తెరలేపుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ నాయకులు అనుబంధ సంఘ ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన పూర్తిగా కాలిపోయిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు...

### 36 మంది సురక్షితం..ముగ్గురు మృతి పలువురికి గాయాలు...

### సంఘటనా స్థలాన్ని పరిశీలించి,సహాయక చర్యల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

### ప్రమాద ఘటనపై దర్యాప్తు వేగవంతం....క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా ఎస్పీ...



నంద్యాల క్రైం, జనవరి22(నంది పత్రిక):- ఆళ్లగడ్డ నంద్యాల జాతీయ రహదారిలో శిరివెళ్ల సమీపంలో నెల్లూరు నుండి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్ కు వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు శిరివెళ్లమెట్ట వద్ద నిన్న అర్ధరాత్రి సమయంలో బస్సు టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్ మీదుగా దూసుకెళ్లి రోడ్డు అవతలివైపు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని దగ్ధమైంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా 36 మంది సురక్షితంగా బయటపడ్డారు. పలువురు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన తర్వాత బస్సుకు మంటలు వ్యాపించాయి. బస్సు క్లీనర్, బస్సు అద్దాలను పగులగొట్టడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ వెంటనే సంఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్లను మరియు అంబులెన్స్లను సంఘటన స్థలానికి పంపించి తాను కూడా చేరుకొని పరిస్థితిని పరిశీలించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అనంతరం బస్సు కిటికీలో నుంచి దూకిన కొందరు ప్రయాణికులకు గాయాలు కాగా ఆస్పత్రికి తరలించి క్షతగాత్రులను పరామర్శించి క్షేమ సమాచారాలను తెలుసుకున్నారు. అక్కడి ప్రయాణికులతో మాట్లాడి కేసు నమోదు చేయడంతో పాటు దర్యాప్తు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు సురక్షితంగా వారి ప్రదేశాలకు వెళ్ళుటకు తగిన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, శిరివెళ్ల ఇన్స్పెక్టర్ రాము పలువురు పోలీస్ అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు..



## వెలుగోడు గ్రామపంచాయతీ నూతన వాణిజ్య సముదాయ గదుల వేలానికి కలెక్టర్ ఆమోదం

### ఈ నెల 27న ఉదయం 11 గంటలకు షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వేలం



వెలుగోడు, జనవరి 22 (నంది పత్రిక): వెలుగోడు మండలం వెలుగోడు గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన వాణిజ్య సముదాయంలోని ఆరు గదుల అద్దె/లీజు ప్రాతిపదికన వేలం ద్వారా ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ (పీటీ వింగ్) శ్రీమతి రాజకుమారి గనియా ఐ.ఏ.ఎస్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. రోఖియాబీ దర్గా సమీపంలోని గ్రామపంచాయతీ భూమిని ఆక్రమణల నుంచి రక్షించడంతో పాటు, గ్రామపంచాయతీకి స్థిర ఆదాయ వనరులు కల్పించాలనే ఉద్దేశ్యంతో వాణిజ్య సముదాయాన్ని నిర్మించారు. ఈ నిర్మాణ సంబంధిత గ్రామసభ తీర్మానం నెం.03 (తేది: 24-04-2025) మరియు గ్రామపంచాయతీ తీర్మానం నెం.91 (తేది: 21-11-2025) అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రస్తుత మార్కెట్ ధరలను తీసుకొని గదులకు అప్‌సెట్ ధరలను నిర్ణయించారు. ఈ గదులను 01-01-2026 నుండి 31-03-2028 వరకు అద్దె/లీజు పద్ధతిలో వినియోగించుకునేందుకు అనుమతి ఇచ్చారు. గదుల అప్సెట్ ధరలు ఇలా:రూమ్ నెం.1 (డోర్ నెం.17-129/12)రూ.1,200రూమ్ నెం.2 (డోర్ నెం.17-129/11 & 10) రూ.3,200రూమ్ నెం.3 (డోర్ నెం.17-129/9) రూ.3,800 రూమ్ నెం.4 (డోర్ నెం.17-129/8) రూ.4,000 రూమ్ నెం.5 (డోర్ నెం.17-129/7)రూ.3,800రూమ్ నెం.6రూ.3,800ఈ గదుల వేళను ఈ నెల 27వ తేదీ ఉదయం 11 గంటలకు వెలుగోడు గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని గ్రామపంచాయతీ అధికారి మల్లి నరేంద్ర తెలిపారు. ఈ వేలం గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్ ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు. వేలంలో పాల్గొనే వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెక్యూరిటీ డిపాజిట్, జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. వేలం ప్రక్రియ పూర్తైన అనంతరం పూర్తి వివరాలతో నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించబడును. ఆసక్తి గల వ్యాపారులు నిర్ణీత సమయానికి హాజరు కావాలని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు.

## పెద్ద దేవళాపురం వద్ద లారీని ఢీకొన్న కారు



బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 22 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం వద్ద గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. గోస్పాడు మండలం సాంబవరం గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఆత్మకూరు సమీపంలోని దర్గాను సందర్శించేందుకు వెళ్లారు. దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా పెద్దదేవలాపురం వద్ద నంద్యాల నుండి వెలుగోడు వెళుతున్న ఎరువుల లోడుతో ఉన్న టర్బో వాహనాన్ని కారు ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. కార్ లో ఉన్న నలుగురు మహిళలతో పాటు ఇద్దరు పురుషులు సురక్షితంగా బయటపడ్డారు. కారు డ్రైవర్ తాగి కారు నడపడంతో ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. కారు లారీ సైడుకు ఢీకొనడంతో అందరూ ప్రాణాపాయ స్థితి నుండి బయటపడగలిగారు. లేకుంటే పెద్ద ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరిగి ఉండేది.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

## ఉపాధి కూలీల రక్షణకై ఇంటింటి ప్రచారాన్ని జయప్రదం చేయండి బి సిపిఎం

**వెలుగోడు, జనవరి 22 (నంది పత్రిక):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, ఉపాధి కూలీల హక్కుల రక్షణ కోసం ఇంటింటిని చేపట్టారు. ప్రచారాన్ని జయప్రదం చేయడం సీపీఎం పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యేసు రత్నం , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నరసింహ నాయక్ , సీఐటీయూ వెలుగోడు మండల కార్యదర్శి వి. నాగమోహన్ మాట్లాడుతూ ఉపాధిని దెబ్బతీసే కొత్త చట్టాన్ని ప్రజలు వ్యతిరేకించాలని. గ్రామీణ వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు, ఇతర వృత్తిదారులకు పని కల్పించి, ఆకలి చావులను నివారించడంలో, వలసలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసింది . వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగానే ఈ చట్టం వచ్చిందని గుర్తుచేశారు. ఈ పథకం స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టం ఉపాధి హామీ హక్కు దెబ్బతీస్తోందని. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో సుమారు 75 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చని తెలిపారు. వీరిలో 18.63 శాతం దళితులు, 17.32 శాతం గిరిజనులు , మొత్తం 36 శాతం అట్టడుగు వర్గాల పేదలే ఉన్నారని చెప్పారు. మిగిలిన వారు బీసీలు, మైనార్టీలు, అగ్రకులాలకు చెందిన పేదలని వివరించారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ పథకం "దండగ పథకం"గా విమర్శిస్తూ నిధులు క్రమంగా తగ్గిస్తున్నారని. 2021లో రూ.1 లక్ష 11 వేల కోట్లు కేటాయించారు, 202425 సంవత్సరానికి కేవలం రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారు . ఈ పథకానికి బడ్జెట్‌లో కనీసం రూ.2.5 లక్షల కోట్లు కేటాయించాలని, 100 పని దినాలను 200 రోజులకు పెంచాలని, రోజువారీ వేతనం రూ.600 అందించాలని సిపిఎం, రైతువ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2005 చట్టం ప్రకారం కూలీలకు సంవత్సరానికి 365 రోజులు పని అడిగే హక్కు ఉంటుందని, ఇప్పుడు ఆ హక్కును తొలగించి జనవరి నుంచి మే వరకు మాత్రమే పని చేయాలనే షరతులతో కూలీల కడుపు కొట్టే చట్టమని నిబంధనలు తీసుకురావడం. జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఇంటింటి ప్రచారం ఉపాధి కూలీలు, పేద రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను చైతన్యం చేస్తోందని వరకు. జిరామ్‌జి బిల్లును వెనక్కి తీసుకునే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు ఉన్నాయని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం , 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, కొత్త జిరామ్‌జి చట్టం వల్ల కేంద్రం 60 శాతం మాత్రమే , రాష్ట్రం 40 శాతం నిధులు భరించాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు.



రాష్ట్ర ఆర్థిక బాగోలే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కేటాయించలేకపోతుందని, దీని వల్ల ఉపాధి కూలీలకు పని దొరకక ఆకలి చావులు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిక. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త చట్టం ధనవంతులు, భూస్వాములు, పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని , కూలీలకు తక్కువ పనిదినాలు, తక్కువ వేతనాలు కల్పించే విధంగా ఏర్పాట్లు ఉన్నాయి. గతంలో కూలీలు ఏ పని అడిగితే ఆ పని కల్పించే అవకాశం ఉంటుందని, కొత్త చట్టంలో ప్రభుత్వం నిర్ణయించిన పని మాత్రమే చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. కావున వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికులు, రైతులు, పేద రైతులు అందరూ హామీ చట్టాన్ని సాధించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని వారు హామీ ఇచ్చారు.

# ఎస్ఎస్సిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఏసిజిఇ మందుల శ్రీరాములు



**కేసముద్రం, జనవరి 22(నంది పత్రిక):** పక్క ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మహబూబాబాద్ జిల్లా ఏసీజీఇ మందుల శ్రీరాములు అన్నారు. కేసముద్రం స్టేషన్, విలేజ్ కేసముద్రం పాఠశాలలను గురువారం మహబూబాబాద్ జిల్లా 10వ తరగతి పరీక్షల మానిటరింగ్ అధికారి మందుల శ్రీరాములు సందర్శించారు. పాఠశాలలో 10వ తరగతి సిలబస్ పూర్తి అయి నదా, రివిజన్ మొదలైందా, ప్రత్యేక పరీక్షలు, ప్రత్యేక తరగతుల నిర్వహణ వివరాలను సేకరిం చారు. ప్రత్యేక పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరయ్యేలా చూడాలని హెచ్ఎం లకు సూచిం చారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంటిదని, కావున విద్యార్థులు అందరూ అశ్రద్ధ చేయకుండా శ్రద్ధగా చదువుకోవాలని, ట్రిపుల్ ఐటీ బాసర లో సీట్ పొందేలా చదవాలని, ఎస్ఎస్సి పరీక్షల వరకు గల సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. టైం టేబుల్ తయారు చేసుకుని తదను గుణంగా ప్రిపరేషన్ కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులు కూడా సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, వెంకట్ రామ్ నరసయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయాలి- మోప్మా పీడి వెంకటదాస్.



**బేతంచెర్ల జనవరి 22 ( నందిపత్రిక ).** మోప్మా సిబ్బంది,ఆర్ పీలతో గురువారం నాడు బేతంచెర్ల నగర పంచాయితీ కార్యాలయం లో సమావేశం జరిగింది. ఈ సమావేశనికి మోప్మా పిడి వెంకటదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగావెంకట దాస్ మెప్మా సిబ్బందికి మరియు ఆర్పీలకు ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న పథకాలు అందజేయుటకు కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాలను తీసుకున్న వారిద్వారా రీ పేమెంట్ పద్ధతి ప్రకారంగా నిర్వహించాలని సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో టిఎంసి సూర్య నారాయణ, సిఓ ఇద్రూస్ బాష, డిఈఓ.సువర్ణ, డిఆర్పి వేమారెడ్డి, మోప్మా సిబ్బంది, ఆర్పిలు పాల్గొన్నారు.

# రైతులకు లాభాలు తెచ్చిన కూటమి ప్రభుత్వం

- మిర్చి, పామాయిల్ ధరలు రికార్డు స్థాయిలో
- ఈ ఏడాది లాభాలతో రైతుల ముఖాల్లో చిరునవ్వు
- రైతులకు భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వ విధానాలు
- డ్రిప్ ఇరిగేషన్‌కు పూర్తి మద్దతు...రైతులకు ఆర్థిక భరోసా
- నెగిటివ్ స్టేట్‌మెంట్స్‌తో రైతులను భయపెట్టిన జగన్
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, చీఫ్ బ్యూరో జనవరి 22 : నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ఏడాది మిర్చి మరియు పామాయిల్ పంటల ధరలు ఆశాజనకంగా, రైతులకు లాభదాయకంగా కొనసాగుతున్నాయని గౌరవ వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత సంవత్సరం మిర్చి ధరలు తీవ్రంగా పడిపోవడంతో ప్రభుత్వం వెంటనే అప్రమత్తమై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి మార్కెట్ జోక్య ధరను ప్రకటించి ధరను స్థిరీకరించిందని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది పరిస్థితి పూర్తిగా మారిపోయిందని మంత్రి స్పష్టం చేశారు. గత ఏడాది ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులు పంటల వైవిధ్యీకరణ చేపట్టడం, అలాగే కూటమి ప్రభుత్వం తీసుకున్న సమయోచిత విధాన నిర్ణయాల ఫలితంగా ఈ ఏడాది మిర్చి ధరలు నిలకడగా పెరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో ధరలు బాగుండటంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకుంటుందని, అనవసరంగా మార్కెట్‌ను గందరగోళానికి గురిచేసే విధానాలు కూటమి ప్రభుత్వానికి లేవని మంత్రి స్పష్టం చేశారు.

**మిర్చి సాగుపై సమగ్ర దృష్టి...నాణ్యతే లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్‌లో మిర్చి సాగు ముఖ్యంగా పల్నాడు, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, ఎన్టీఆర్, నంద్యాల, గుంటూరు, బాపట్ల జిల్లాలలో విస్తృతంగా సాగుతోందని మంత్రి తెలిపారు. 202425లో సుమారు 1.96 లక్షల హెక్టార్లలో సాగు జరగగా, 202526 ఖరీఫ్‌లో 2.67 లక్షల ఎకరాల్లో మిర్చి నాట్లు సాగుతున్నాయని చెప్పారు. ఈ సీజన్‌లో సుమారు 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధ్యమవుతుందని అంచనా వేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, నారుమడి పెంపకం, సమగ్ర సస్యరక్షణపై గ్రామస్థాయిలో నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పురుగుమందుల అవశేషాలు లేకుండా నాణ్యమైన మిర్చి ఉత్పత్తి లక్ష్యంగా ×ూవీ, ×చీవీ విధానాలపై శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. డిజిటల్ గ్రీన్, ×ుజ సంస్థల సహకారంతో మిర్చి నాణ్యత ప్రమాణాలు పెంచుతున్నామని తెలిపారు. గత సీజన్‌లో కామన్ రకాలకు క్వింటాలుకు రూ.12,500, స్పెషల్ రకాలకు రూ.13,500 ధర లభించగా, ఈ ఏడాది ప్రస్తుతం రూ.15,000 నుంచి రూ.19,500 వరకు ధరలు నమోదవుతున్నాయని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాల వల్ల కేవలం మిర్చి మాత్రమే కాకుండా అన్ని పంటలకు కూడా మెరుగైన ధరలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.

**ఆయిల్ పామ్ రాష్ట్రానికి బలమైన ఆదాయ ఆధారం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సుమారు 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తుండగా, హెక్టారుకు సగటున 19.81 మెట్రిక్ టన్నుల ఉత్పాదకత సాధిస్తున్నారని చెప్పారు. రైతుల ఆదాయం పెంపుదల లక్ష్యంగా ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో (ూజు=)ను అనుసరించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, మెట్రిక్ టన్నుకు సగటున రూ.19,579 ధర లభించిందని, ఇది గత 10 సంవత్సరాల్లో అత్యధిక సగటు ధరగా నమోదు అయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.18,128.48 లక్షల నిధులు విడుదల చేయగా, అందులో రూ.13,425.02 లక్షలు నేరుగా రైతులకు విడుదల చేయబడినవి. ఇప్పటివరకు 24,130 హెక్టార్లలో కొత్త ఆయిల్ పామ్ విస్తరణ సాధించామని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర రైతులకు గరిష్ట లాభాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**జగన్ నెగిటివ్ స్టేట్‌మెంట్స్‌తో మార్కెట్‌ను కుదిపేశాడు**

ధరలు పడిపోతున్న సమయంలో రైతులకు భరోసా ఇవ్వకుండా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరింత నెగిటివ్ స్టేట్‌మెంట్స్ ఇస్తూ రైతుల జీవితాలతో ఆడుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదని తెలిసి కూడా, ధరలు పడిన ప్రతిసారి మరింత భయం కలిగించే వ్యాఖ్యలు చేస్తూ మార్కెట్‌ను ఇంకా పతనమయ్యేలా చేశారని ఆరోపించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ధరలు పడుతున్న సమయంలో ఏ రాజకీయ నేత అయిన రైతుల వెన్నంటి ఉండాల్సి ఉండగా, జగన్మోహన్ రెడ్డి మాత్రం రాజకీయ లాభం కోసం రైతుల భవిష్యత్తుతో చెలగాటం ఆడారని మండిపడ్డారు. భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వం ... ఫలితాలు కనిపిస్తున్నాయి

రైతులకు భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోవడం వలననే నేడు మిర్చి, పామాయిల్ ధరలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయని మంత్రి చెప్పారు. రైతులు సంతోషంగా ఉన్నారని, ఇదే కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. పామాయిల్ పంటలను మరింత ప్రోత్సహించేందుకు డ్రిప్ ఇరిగేషన్‌లో



పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి డ్రిప్ ఇరిగేషన్ రాయితీలను ఎగ్గొట్టి రైతులను నిరాశపరిచారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఏడాది లక్ష హెక్టార్లకు పైగా డ్రిప్ ఇరిగేషన్‌ను అమలు చేస్తూ రైతులను ప్రోత్సహిస్తోందని, ఇది వ్యవసాయ రంగంలో దీర్ఘకాలిక మార్పులకు దారితీస్తుందని స్పష్టం చేశారు. రైతుల ఆదాయం పెరగడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ధరల స్థిరత్వం, సాగు ఖర్చుల తగ్గింపు, ఆధునిక పద్ధతుల అమలే తమ విధానమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు మాటలతో కాదు, చర్యలతో మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఆయన తేల్చిచెప్పారు. పూర్వోదయ పథకం ద్వారా రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా యాక్షన్ ప్లాన్ తయారు చేసినట్లు తెలిపారు. ఆయా రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. రాయలసీమను ఇప్పటికే హార్టికల్చర్ హబ్ గా ఉంది. ఇక్కడి రైతులు 65 రకాల పండ్లు, కూరగాయలు, పూల సాగు చేపడుతున్నారు. పూర్వోదయ పథకం కింద భారీగా సబ్సిడీలు, రాయితీలు పొందవచ్చు. తద్వారా రైతులకు చాలా ఖర్చులు తగ్గనున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభం




**కర్నూలు నంది పత్రిక.....** మూడు రోజులపాటు నిర్వహించే ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ ను కర్నూలులోని స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియం నందు పి శ్రీదేవి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ ఘనంగా ప్రారంభించారు. అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు మరియు కర్నూలు డిపిఈఓ సుధీర్ బాబు సమక్షంలో జాతీయ జెండా రంగుల బెలూన్ల ను గాలిలోకి ఎగురవేయడం ద్వారా ఎక్సైజ్ ఉద్యోగుల హర్షధ్వానాల మధ్య లాంచనంగా ప్రారంభించారు. మహిళలు మరియు పురుషుల కు వేరువేరుగా వంద మీటర్ల పరుగు పందెం పోటీలను పచ్చ జెండా ఊపి ఊపి ప్రారంభించారు. అనంతరం షాట్ పుట్ మరియు మహిళలకు ఎన్ని క్రైట్ పోటీలు నిర్వహించారు తదుపరి వివిధ జట్లకు సీఐలు క్యాప్టెన్లుగా వ్యవహరిం చి మూడు క్రికెట్ మ్యాచ్లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్ హనుమంతరావు. జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు ఏఈఎస్ లు రాజశేఖర్ గౌడ్ రామకృష్ణారెడ్డి మరియు ఉమ్మడి జిల్లాల సిఐలు ఎస్ఐలు మరియు క్షేత్రసిబ్బంది మినిస్టీరియల్ సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.





# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పాలకులు

## ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్

## అట్టహాసంగా ఎఐఎస్ఎఫ్ ములుగు జిల్లా 2వ మహాసభలు

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 22( నంది పత్రిక )** ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానవీయ విలువలు ఇచ్చే సాధన విద్యా, ఆ విద్యను నేటి పాలకులుభ్రష్టుపట్టుస్తున్నారని, సమస్యల సుడిగుండంలో, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, దేశ సమగ్రతపై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా 2వ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు విద్యార్థుల భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ శ్వేతారుణా పతకాన్ని ముఖ్య అతిథిగా హాజరైనా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ ఆవిష్కరించారు. అనంతరం నారా దిలీప్, అనుముల రాజ్ కుమార్ ల అధ్యక్ష వర్గంగా జరిగిన ప్రతినిధుల మహాసభలో ఎన్ ఎ స్టాలిన్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి 90 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, అలాంటి ఎఐఎస్ఎఫ్ పనిచేస్తుందుకు గర్వపడాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తూ భ్రష్టు పట్టుస్తున్నారని దుయ్యబట్టారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదనే విషయం వారి పాలనలోనే అర్థం అవుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని దానిలో కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్య కార్పొరేటికరణ, విద్య కేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని, విద్యారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని, పాలకులు ప్రపంచ బ్యాంక్ సలహాలపై ఆధారపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం' అనే పద్ధతిలో విద్యావ్యాపారానికి పచ్చ జెండా ఊపయాని అన్నారు. ములుగు జిల్లాలో ఉన్న గిరిజన యూనివర్సిటీకి నిధుల కేటాయింపులు పూర్తిస్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. జూనియర్ కళాశాలలలో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకమని, సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ హాస్టళ్లు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్ మెంట్ 9,300 కోట్ల రూపాయలు బకాయిల విడుదల విషయంలో, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదలపై ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కూడా గ్యారంటీ లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర సర్కారు పెండింగ్ ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలో ఉన్న ఫీజులను అన్నింటినీ విడుదల చేసి విద్యార్థి లోకాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, నాయకులు నేరాళ్ళ జోసెఫ్, నారా దిలీప్, అనుముల రాజ్ కుమార్, దుర్గం శివకుమార్, కుమ్మరి రంజిత్, కొండగోర్ల సాయి కుమార్, చెన్నూరి రామ్ చరణ్, జాడి మహేష్, సునర్కని రణధీర్, చీల దేవేందర్, బోడ సాయి, కృష్ణ, రమ్య, సౌజన్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రపంచమే చూసే మహా జాతర మన మేడారం



**ములుగు జిల్లా బ్యూరో జనవరి 22 ( నంది పత్రిక )**

అడవుల్లో పుట్టిన ఒక గిరిజన మహిళ పోరాటం తరతరాల విశ్వాసంగా మారింది. రాజ్యాధికారం, దోపిడీకి ఎదిరించిన సమ్మక్క త్యాగమే నేడు ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన ఆధ్యాత్మిక సమాగమంగా మారింది. అదే శ్రీ సమ్మక్కసారలమ్మ మేడారం జాతర. ఇది కేవలం ఒక పండుగ కాదుడ గిరిజన ఆత్మగౌరవానికి నిలువెత్తు సాక్ష్యం. కాకతీయుల కాలంలో కోయ గిరిజన సమాజానికి చెందిన సమ్మక్క సామంతుల అన్యాయానికి ఎదిరించి పోరాడింది. ఆ పోరాటంలో ఆమె అడవుల్లో అంతర్ధానమైందన్న విశ్వాసమే దేవతారూప ఆరాధనకు నాంది పలికింది. సమ్మక్క కుమార్తె సారలమ్మ కుమారుడు జంపన్న కూడా తల్లి బాటలోనే ప్రజల కోసం పోరాడి వీరమరణం పొందరని గిరిజన కథనం. అందుకే మేడారంలో విగ్రహాలు ఉండవు గద్దెలే దేవతల నివాసాలు. వేదమంత్రాలు ఉండవుడ గిరిజన సంప్రదాయాలే పూజలు. బెల్లం నైవేద్యం, కుంకుమపసుపు, కోళ్ల బలి, వెదురు గద్దెలుడ ఇవే మేడారం జాతర ప్రత్యేకతలు. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరలో లక్షల కాదుడ కోట్ల మంది భక్తులు పాల్గొంటున్నారు. అడవుల్లో మొదలైన ఆరాధన నేడు దేశవ్యాప్తంగా గిరిజన సంస్కృతికి గుర్తింపుగా నిలిచింది. కేవలం తెలుగు రాష్ట్రలే కాకుండ, ఛత్తీస్గర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర , ఒరిస్సా వంటి చుట్టుపక్కల రాష్ట్రల నుండి లక్షల్లో భక్తులు ప్రతి రెండేండ్లకు ఇక్కడికి చేరుకొని తమ కోరికలు తీర్చమని వనదేవతలకి తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇంతటి గొప్ప జాతర కి 1996 లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగ హోదా ని కల్పించింది. ఈ సంవత్సరం జరిగే జాతర కి గతం లో ఎప్పుడు లేనంతగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 251 కోట్లని కేటాయించి మాస్టర్ ప్లాన్ ద్వారా జాతర గద్దెల ప్రాంగనాన్ని ఆధునీకరించింది. కొన్ని వందల సంవత్సరాలు మాన్నికగా ఉండేలాల పూర్తి రాతి కట్టడాలతో ఈసారి మేడారం జాతర భక్తులకి కనువిందు చేయనుంది. రాతి కట్టడాలపై చిత్రీకరించిన ఆదివాసీ సంస్కృతికి చెందిన బొమ్మలు గిరిజన జాతి ఆచరాలకి అద్దంపడుతున్నాయి. గత జాతరకి 2 కోట్ల మంది భక్తులు రాగా ఈసారి 3 కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు చెందిన పనులని దాదాపు 6 నెలల ముందే ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాక మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు పంచాయత్ రాజ్ శాక మంత్రి సీతక్క పర్యవేక్షణ లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సారథ్యం లో ఈసారి మేడారం పనులు తుది మెరుగులు దిద్దుకుంటుంది.

**2026 మహా జాతర పిలుస్తుంది** జనవరి 28 వ తేదీ సాయంత్రం 6 గంటలకు కన్నెపల్లి నుంచి పూజారులు సారలమ్మను, కొండాయి నుంచి గోవింద రాజు, పునుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులను గద్దెపైకి తీసుకురావడంతో జాతర ప్రారంభం అవుతుందని,

**జనవరి 29 వ తేదీ సాయంత్రం 6 గంటలకు చిలకల గుట్ట నుంచి సమ్మక్క తల్లి గద్దెల పై రాక,** జనవరి 30వ తేదీ వన దేవతలకు భక్తులు మొక్కులు, జనవరి 31 వ తేదీ సాయంత్రం 6 గంటలకు సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు వన దేవతలు వన ప్రవేశంతో జాతర ముగింపు. మేడారం జాతర 2026 మీకోసం సిద్ధమైంది ఇలా ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ ఆధ్యాత్మిక సమాగమంగా గుర్తింపు పొందిన శ్రీ సమ్మక్కసారలమ్మ మేడారం జాతర2026ను విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ఈ ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు జరిగే జాతరకు సుమారు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా ఉండటంతో, జాతర నిర్వహణను సాధారణ పండుగగా కాకుండా ఒక మహా పరిపాలనా కార్యాచరణగా రూపొందించారు. భక్తుల రాకపోకలు, భద్రత, మౌలిక వసతులు, వైద్య సేవలు, పరిశుభ్రత వంటి అంశాల్లో ఎక్కడా లోటు లేకుండా చూడాలనే లక్ష్యంతో మొత్తం 21 శాఖలను భాగస్వాములుగా చేసుకుని సమన్వయ చర్యలు కొనసాగుతున్నాయి. జాతర ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లు, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్‌కు జిల్లా స్థాయి అధికారిని జోనల్ అధికారిగా, ప్రతి సెక్టార్‌కు మండల స్థాయి అధికారిని నియమించారు. జాతర కాలంతో పాటు ముందస్తు ఏర్పాట్లు, అనంతర నిర్వహణను దృష్టిలో పెట్టుకుని మొత్తం 42,027 మంది సిబ్బందిని విధుల్లోకి దింపారు. ఇందులో జాతర ప్రధాన నాలుగు రోజుల్లోనే 30,904 మంది అధికారులు, సిబ్బంది సేవలందించనున్నారు. భారీగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో రహదారులు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో మొత్తం 525 రహదారి సంబంధిత సమస్యలను గుర్తించి అన్ని సమస్యలకు పరిష్కారం చూపారు. మొత్తం 49 రహదారుల్లో మరమ్మతులు, విస్తరణ పనులు చేపట్టగా, 10 కొత్త రహదారులు, 3 కొత్త కల్వర్టులు నిర్మించారు. వాహనాల నియంత్రణ కోసం ఏకదిశ, ద్విదిశ రూట్లను స్పష్టంగా గుర్తించి ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేస్తున్నారు. పార్కింగ్ అవసరాల కోసం మొత్తం 42 ప్రదేశాల్లో 1,418 ఎకరాల విస్తీర్ణాన్ని గుర్తించారు. ఇందులో 235 ఎకరాలు అటవీ శాఖ పరిధిలో, 1,183 ఎకరాలు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్నాయి. కొన్ని చోట్ల పంట కోత ఆలస్యం, నీటి ముంపు వంటి సమస్యలు ఎదురైనా, సంబంధిత శాఖలు రైతులతో సమన్వయం చేసుకుంటూ పార్కింగ్ ఏర్పాట్లు పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాయి. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జాతర పనుల కోసం రూ.202.70 కోట్ల వ్యయంతో 24 ప్రధాన పనులు చేపట్టారు. గద్దెల పునర్నిర్మాణం, నాలుగు లైన్ల రహదారుల అభివృద్ధి, ప్రధాన జంక్షన్ల సుందరీకరణ, హెలిప్యాడ్ల మరమ్మతులు వంటి కీలక పనులు ఇందులో ఉన్నాయి. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా 84 పనులు చేపట్టగా, వీటి వ్యయం రూ.53.21 కోట్లుగా ఉంది. రహదారి మరమ్మతులు, క్యూ లైన్ షెడ్లు, సుందరీకరణ పనులు ఉన్నవి . గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పార్కింగ్ అభివృద్ధి, గిరిజన మ్యూజియం మరమ్మతులు వంటి పనులు కూడా పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించడంలో మిషన్ భగీరథ కీలక పాత్ర పోషిస్తోంది. జాతర ప్రాంతంలో 517 బోర్వ్ కేంద్రాలు, 47 సిస్టర్న్లు, 312 ట్యాపులు, 10 చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 5,700 మరుగుదొడ్లు, 285 టాయిలెట్ బ్లాకులు సిద్ధం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటానికిటీజీఎన్‌పీడీసీఎల్ విస్తృత చర్యలు చేపట్టింది. జాతర ప్రాంతంలో 911 విద్యుత్ స్థంభాలు, 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మొబైల్ కమ్యూనికేషన్ కోసం 60 సెల్ టవర్లు, 33 సెల్ ఆన్ వీల్స్, 450 వీఎచ్ఎఫ్ సెట్లు ఏర్పాటు చేసి అన్ని ప్రధాన నెట్‌వర్క్‌ల ద్వారా పూర్తి కవరేజ్ కల్పించారు. రవాణా కోసం టీజీఎస్‌ఆర్టీసీ ఈసారి చరిత్రలోనే అతిపెద్ద ప్రణాళికను సిద్ధం చేసింది. మొత్తం 4,000 బస్సులు, 51,000 ట్రిప్పులు నడపాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఈ సారి సుమారు ఇరవై లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకునే అవకాశం ఉందని ఆధికారులు అంచనా వేస్తున్నారు. వైద్య సేవల పరంగా 5,192 మంది వైద్య సిబ్బందితో పాటు 108 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు అందుబాటులో ఉంచుతున్నారు. అగ్నిమాపక భద్రత కోసం 15 ఫైర్ ఇంజిన్లు, 268 మంది ఫైర్ సిబ్బంది, జంపన్నవాగులో భద్రత కోసం 210 మంది ఈతగాళ్లు, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను మోహరించారు. భక్తుల సౌకర్యం, భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగిస్తోంది. అన్ని శాఖల సమన్వయం, కాలపరిమితిలో పనుల పూర్తి లక్ష్యంతో ఈ మహా జాతరను మరోసారి ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలపాలనే దిశగా పాలన ముందుకు సాగుతోంది.

**మేడారం జాతర– డిజిటల్ జాతర** భక్తుల సౌకర్యమే లక్ష్యంగా మేడారం జాతర2026కు ఈసారి తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ టెక్నాలజీకి పెద్దపీట వేసింది. లక్షలాది కాదుడ కోట్లాది మంది భక్తులు తరలివచ్చే మహాజాతరలో సమాచార లోటు లేకుండా చూడాలనే ఉద్దేశంతో "మేడారంజాతర 2026" పేరుతో ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రారంభించడంతో పాటు మేడారంజాతర 2026.కమ్ అనే అధికారిక వెబ్‌సైట్ ని ప్రారంభించింది, అదే విధంగా ప్రత్యేకశీగా మై మేడారం వాట్సాప్ చాట్‌బాట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బాట్‌ను వినియోగించు కోవలంటే భక్తులు 7658912300 నెంబర్ ని తమ ఫోన్ లో సేవ్ చేసి వాట్సాప్ లో హాయ్ అని టైపు చేయడం ద్వారా ఈ సేవలు వాడుకోవచ్చు, చాట్‌బాట్ సేవలు ఆంగ్లము మరియు తెలుగులో అందుబాటులో ఉండేలా అధికారులు దీనిని తయారు చేశారు. మేడారం జాతర యాప్‌లో భక్తులకు అవసరమైన అన్ని సేవలను ఒక్క క్లిక్‌తో అందించేలా రూపకల్పన చేశారు. పరిసర వైద్య శిబిరాలు, 108 మరియు బైక్ అంబులెన్సుల లొకేషన్లు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, టాయిలెట్లు, పార్కింగ్ ప్రదేశాలు, తాగునీటి చలివేంద్రాలు, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ వంటి కీలక సదుపాయాల వివరాలు




స్పష్టంగా చూపిస్తున్నారు. దేవతల గద్దెల చలనం, ఆలయ స్థానం, ప్రధాన ల్యాండ్‌మార్కులు మ్యాప్ రూపంలో అందుబాటులో ఉండటంతో భక్తులు దారితప్పే పరిస్థితి లేకుండా ఏర్పాట్లు చేశారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ యాప్‌లో ప్రత్యేక సేఫ్టీ మాడ్యూల్ను రూపొందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క బటన్ నొక్కగానే సహాయం కోరే ఎూూ అలర్ట్, సంఘటనల నివేదిక, ఫిర్యాదుల నమోదు, తప్పిపోయిన వ్యక్తుల సమాచారం, మిస్సింగ్ కేసుల వివరాలు వంటి అంశాలను ఒకే చోట పొందుపరిచారు. ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ద్వారా భక్తులకు తక్షణ మార్గనిర్దేశం అందేలా వ్యవస్థను సిద్ధం చేశారు. ఇక మేడారం 2026 వెబ్‌సైట్ మరియు చాట్‌బాట్ జాతర తేదీలు, సేవల లొకేషన్లు, రవాణా సూచనలు, అత్యవసర సహాయ వివరాలపై భక్తులు అడిగే ప్రశ్నలకు చాట్‌బాట్ వెంటనే సమాధానాలు ఇస్తోంది. అధికారిక సమాచారమే అందేలా ఈ వేదికలను రూపొందించడంతో వదంతులు, అపోహలకు తావు లేకుండా చేయాలనే ఉద్దేశం తో దీనిని తయారు చేశారు. మేడారం జాతర2026ను సంప్రదాయ విశ్వాసంతో పాటు ఆధునిక సాంకేతికతని మేళవించి మహా నిర్వహణగా నిలిపేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. భక్తుల అరచేతిలోనే జాతర సమాచారాన్ని ఉంచేలా రూపొందించిన ఈ యాప్, వెబ్‌సైట్, చాట్‌బాట్‌లుడ ఈసారి మేడారాన్ని నిజంగా ఒక డిజిటల్ మహాజాతరగ మార్చాను న్నాయి. ప్లాస్టిక్ రహిత మేడారం మనందరి లక్ష్యం – అరణ్యమే ఆలయండ ప్రకృతే దేవత శ్రీ సమ్మక్కసారలమ్మ మహాజాతర అనేది కేవలం ఒక ఆధ్యాత్మిక సమాగమం కాదు. అది అరణ్యంతో మమేకమైన దేవతా విశ్వాసం, ప్రకృతితో అనుబంధమైన ఆదివాసీ జీవన తత్వం. గుడి గోపురాల కంటే అడవులే పవిత్రమన్న భావనతో, శిల్పాల కంటే వనదేవతలే ప్రధానమన్న ఆలోచనతో మేడారం జాతర శతాబ్దాలుగా కొనసాగుతోంది. మేడారం అడవులు కోయా గిరిజన తెగకు చెందిన సాంప్రదాయ వైద్య జ్ఞానానికి అమూల్యమైన భాండాగారంలాంటివని చర్మవ్యాధుల నుంచి మధుమేహం వరకు వివిధ రుగ్మతలకు చికిత్స చేయడానికి కోయా గిరిజనులు ఉపయోగించే 96కి పైగా ఔషధ వృక్ష జాతులను ఈ అడవులు నిలయంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు ఆదివాసీ విశ్వాసంలో " అడవి నాశనం అయితే దేవతలు కోపిస్తారు " అనే భావన ఉంది. ఈ నేపథ్యంలో, ప్లాస్టిక్ వంటి సహజ విరుద్ధ పదార్థాలు మేడారం పరిసరాల్లోకి రావడం ఒక అసహజ పరిణామంగా ఆదివాసీ పెద్దలు భావిస్తారు. సమ్మక్కసారలమ్మ దేవతలు అరణ్యాల్లో నివసించే వనదేవతలు. వారి గద్దెలు కూడా అటవీ మధ్యనే ఉన్నాయి. జంపన్న వాగు, వెదురు అడవులు, మహువా (ఇప్ప) చెట్లు, సహజ నేల ఇవే మేడారం ఆలయ నిర్మాణ శిల్పాలు. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈసారి మేడారం జాతరను ప్లాస్టిక్ రహితంగా నిర్వహించాలన్న పిలుపు సహజంగానే రూపుదిద్దుకుంటోంది. దేవతల స్వరూపంప్రకృతి మధ్య ఉన్న అంతర్గత సంబంధమే ఈ మేడారం జాతరని, ఇటువంటి విలువైన మేడారం ప్రకృతిని కపడుకోవాల్సిన అవసరం ఉందని పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రజలకు పిలుపునిచ్చారు.





# మేడారంను సందర్శించిన సీపీఐ నేత నారాయణ

## నారాయణను సత్కరించిన రాష్ట్ర మంత్రి సీతక్క

## సమ్మక్క- సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ



**ములుగు/మేడారం : జనవరి 22( నంది పత్రిక ):** సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ గురువారం మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను సందర్శించారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన సీపీఐ శతవసంతాల బహిరంగ సభ, పార్టీ జాతీయ కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలలో పాల్గొన్న అనంతరం నారాయణ పార్టీ నాయకులతో కలసి మేడారం సందర్శించారు. తొలుత ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ కె. నారాయణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నారాయణను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తాడ్వాయి మండలం లోని మేడారాన్ని నారాయణ సందర్శించి లక్షలాది మంది దర్శించుకునే జాతర ప్రాంతాన్ని పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జాతర పునరుద్ధరణ పనులను పరిశీలించి, భక్తులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ కె నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 251 కోట్లు ఖర్చు చేసి జాతర పునరుద్ధరణ పనులు చేపట్టడం హర్షణీయమని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సూచించారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారంకు కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం నిధులను కేటాయించక పోవడం సరికాదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న జాతర పట్ల వివక్ష కేంద్రానికి సరికాదని సూచించారు. సమ్మక్క–సారలమ్మ లు స్వేచ్ఛా, సమానత్వం కోసం, శాంతి, ఐకమత్యం కోసం పోరాడిన వీరవనితలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి,రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, నాయకులు, యండి అంజథ్ పాష, బండి నర్సయ్య, ఇంజం కొమురయ్య, చిక్కుల వెంకటేష్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఆహార నాణ్యతలో తేడా వస్తే వేటు తప్పదు

## హోంగార్డ్ నుండి ఎస్పీ వరకు ఒకే ఆహారం అందించాలి

## ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకాన్

## (బందోబస్తు సిబ్బందికి ఏర్పాటుచేసిన వసతిలో భోజనం తనిఖీ చేసిన ములుగు జిల్లా ఎస్పీ )





**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 22 ( నంది పత్రిక )** ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందికి అందిస్తున్న భోజన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మెస్‌లో భోజన నాణ్యతను పరిశీలించి, అన్ని ర్యాంకుల అధికారులు, సిబ్బంది తో పాటు పారిశుధ్య కార్మికులకు కూడా సమానమైన, నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. భోజనం పరిశుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఎస్పీ స్థాయి అధికారి స్వయంగా తీసుకునే ఆహారమే బందోబస్తు విధుల్లో ఉన్న ప్రతి సిబ్బందికి అందించాలని ఆహార విభాగం ఇన్‌చార్జ్ అధికారులను ఆదేశించారు. బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బంది ఆరోగ్యం, భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఎస్పీతెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి తో పాటు ఓ ఎస్ డి శివమ్ ఉపాధ్యాయ ఐ పి ఎస్ (డి సి పి పదోన్నతి ఎస్ పి స్థాయిలో ) ఏ ఎస్ పి ఏటూరునాగారం మనన్ బట్ ఎస్ బి సి ఐ శంకర్ ఏటూరునాగారం సి ఐ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నరు.

## తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 22 ( నంది పత్రిక)** ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంప్ ఆఫీస్ యందు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా కమిటి టేబుల్ క్యాలండర్ ను మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించారు ఆవిష్కరణ అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంక్రాంతి మరియు మేడారం జాతర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, గత ఐదు సంవత్సరాలుగా నా చేతుల మీదనే టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరగడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మడుగురి నాగేశ్వరరావు, ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలాలి మొగిలి గారు,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు జనగాం బాబురావు గారు, ఎస్.టి. యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ, ఏళ్ల మధుసూదన్ టిపిటిఎఫ్ ములుగు జిల్లా .అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య ,సేవాలాల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోరిక సునీల్. జిపిఓ ల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు బలుగురి సూరయ్య తదితరులు పాల్గొన్నారు. బిజీగా ఉన్న షెడ్యూల్లో కూడా ఉద్యోగుల టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క కి ములుగు జేఏసీ కన్వీనర్ మడుగురి నాగేశ్వరరావు మరియు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



# పాఠశాల విద్యార్థులకురోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పై అవగాహన

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 22 ( నంది పత్రిక )** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో గల విద్యాశాఖ కార్యాలయంలో మరియు జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో రోడ్డు భద్రత పట్ల ట్రాఫిక్ నియమాల గురించి వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది అదేవిధంగా జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఫోటో ముద్రణతో కూడిన నోట్ బుక్స్ బహూకరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణా శాఖ అధికారులు బారాగాడి శ్రీనివాస్ వై వినోద్ రెడ్డి ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# జిల్లా కేంద్రంలో నూతన ఈద్గా ప్లాట్ ఫామ్ నిర్మాణాన్ని ప్రారంభించిన... రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 22( నంది పత్రిక)** ములుగు జిల్లా కేంద్రంలోని ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ వారికి నూతనంగా నిర్మించిన ఈద్గా ప్లాట్ ఫామ్ సుమారు 15 లక్షల రూపాయలతో నిర్మాణాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంబించారు. ముస్లిం మైనారిటీ వారి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను చేస్తున్నామని రాబోయే రోజుల్లో మైనారిటీ వారికోసం మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ప్రజా ప్రతినిధులు, మైనార్టీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com